PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd
Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna
హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 247 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- బుధవారం 03 సెప్టెంబర్ 2025

## భారీగా పట్టుబడిన గంజాయి




## పిట్టవాడలో ఘనంగా మహా అన్నదానం...




# సవాళ్లు ఎదురైనా..భారత్ 7.8 శాతం వృద్ధి రేటు

పరోక్షంగా అమెరికా సుంకాలపై ఘాటు వ్యాఖ్యలు


సెమికాన్ ఇండియా సదస్సులో ప్రధాని మోడీ




# ఉత్తరాదిలో వర్ష బీభత్సం

పలు రాష్ట్రాల్లో వరదలతో అతలాకుతలం

ఢిల్లీని ముంచెత్తిన యుమునా వరదలు




# గ్లోబల్ లాజిస్టిక్స్ హబ్‌గా ఆంధ్రప్రదేశ్

నదుల అనుసంధానంతో రవాణా సులభతరం

రాష్ట్రంలోని వివిధ ఓడరేవుల్లో టెర్మినల్ల అభివృద్ధి

బల్క్ నుంచి కంటైనర్ కార్గోగా మారాలి

పోర్ట్ ఆధారిత ఎకానమీపైనే ప్రధానంగా దృష్టి

ఈస్ట్ కోస్ట్ మారిటైమ్ లాజిస్టిక్స్ సమ్మిట్‌లో సీఎం చంద్రబాబు



**విశాఖపట్నం,సెప్టెంబర్ 02(పిసిడబ్ల్యూ న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లో లాజిస్టిక్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. దేశంలో నదుల అనుసంధానం చేపట్టాలని ఎప్పటినుంచో కోరుతున్నానని, గంగా నుంచి కావేరీ వరకు నదులను అనుసంధానం చేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్లోబల్ ఫోరం ఫర్ సస్టెయినబుల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఆధ్వర్యంలో విశాఖ నోవాటెల్‌లో ఏర్పాటు- చేసిన ఈస్ట్ కోస్ట్ మారిటైమ్ లాజిస్టిక్స్ సమ్మిట్‌లో సీఎం పాల్గొన్నారు. స్వర్ణాంధ్ర - 2047 లక్ష్యాలలో భాగంగా ఏపీని గ్లోబల్ లాజిస్టిక్స్ హబ్‌గా తీర్చిదిద్దే అంశంపై చంద్రబాబు పారిశ్రామిక ప్రతినిధులతో చర్చించారు. ఈసందర్భంగా ఆయన మారిటైమ్ లాజిస్టిక్స్ అభివృద్ధిపై దేశంలోని వివిధ పోర్టులు, కార్గో హ్యాండ్లింగ్ కంపెనీలకు చెందిన 62 మంది సీఈఓలతో సమావేశం అయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మిగతా2లో...




ఎవ్వరు కూడా రద్దు చేయని పథకాలు అవి

వైఎస్ బాటలోనే తానూ ముందుకు వెళుతున్నా

వైఎస్ కలలుకన్న ప్రాణహిత చేపట్టి పూర్తి చేస్తాం

వైఎస్సార్ మెమోరియల్ అవార్డుల కార్యక్రమంలో సీఎం రేవంత్

సేంద్రియ వ్యవసాయవేత్త సుభాష్ పాలేకర్‌కు అవార్డు అందచేత

# ఉచిత విద్యుత్ అంటే వైఎస్

## ఆరోగ్యశ్రీ అన్నా..వైఎస్సే

**హైదరాబాద్, 02(పిసిడబ్ల్యూ న్యూస్):** రైతులకు ఉచితవిద్యుత్ అందించా లన్న సంకల్పంతో దానిని అమలు చేయడం ద్వారా మాజీ సీఎం దివంగత వైఎస్సార్ చెరగని ముద్ర వేశారని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భవిష్యత్తులోనూ ఎవరూ రద్దు చేయలేని పథకాలను వైఎస్సార్ అమలు చేశారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలను రద్దు చేసే ధైర్యం ఎవరికీ లేదు. ఆయన స్ఫూర్తిని తమ ప్రభుత్వం కొనసాగిస్తోందన్నారు. హైదరాబాద్‌లోని హోటల్ దస్‌పల్లాలో నిర్వహించిన వైఎస్సార్ మెమోరియల్ అవార్డ్స్ కార్యక్రమంలో సీఎం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సుభాష్ పాలేకర్‌కు మిగతా2లో...

# సీఎం రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట

## కేసులో వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు



**హైదరాబాద్ సెప్టెంబర్ 02(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగా ణ సీఎం రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. 2021లో నమోదైన కేసులో వ్యక్తిగత హాజరు నుంచి తెలంగాణ హైకోర్టు మినహాయింపు ఇచ్చింది. కౌంటర్ దాఖలు చేయాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వర్ రావును కోర్టు ఆదేశించింది. తదుపరి విచారణ అక్టోబర్ 7వ తేదీకి వాయిదా వేసింది. సైఫాబాద్ పోలీస్‌స్టేషన్‌లో తనపై నమోదైన కేసును కొట్టేయాలని సీఎం రేవంత్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.ఏఐసీసీ పిలుపు మేరకు 2021లో పీసీసీ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఆయనపై కేసు నమోదు అయింది. రేవంత్ రెడ్డిపై పలు సెక్షన్ల కింద మిగతా2లో...



ఘోష్ మిషన్ నివేదిక ఆధారంగా

# సిబిఐకి నో

## తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

**హైదరాబాద్ సెప్టెంబర్ 02(పిసిడబ్ల్యూ న్యూస్):** కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంలో జస్టిస్ పీసీ ఘోష్ నివేదిక ఆధారంగా సీబీఐ విచారణ చేపట్టవద్దని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. కాళేశ్వరం కమిషన్ నివేదికను సవాల్ చేస్తూ మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు దాఖలు చేసిన పిటిషన్‌పై ఉన్నత న్యాయస్థానంలో విచారణ జరిగింది. కేసీఆర్, హరీశ్‌రావు దాఖలు చేసిన మధ్యంతర పిటిషన్లకు విచారణార్హత లేదని రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏజీ వాదించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణను సీబీఐకి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఎన్‌డీఎస్‌ఏ మిగతా2లో...

# 5వేలమంది విఆర్‌వోలకు నియామక పత్రాలు

## - 5న సిఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందచేత

**హైదరాబాద్ సెప్టెంబర్ 02(పిసిడబ్ల్యూ న్యూస్):** నూతనంగా నియమితులైన 5వేల మంది విలేజ్ రెవెన్యూ ఆఫీసర్లకు ఈ నెల 5వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియామక పత్రాలను అందజేయనున్నట్టు- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు తెలియజేశారు. వీఆర్వోలకు నియామక పత్రాలను మాదాపూర్ లోని హైటెక్స్ లో 5వ తేదీ నాలుగు గంటలకు అందజేయడం జరుగుతుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి తో పాటు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తదితర మంత్రులు హాజరవుతారని తెలిపారు. ఏర్పాట్లపై మంగళవారం సంబంధిత కార్యదర్శులు ఉన్నతాధికారులతో సి.ఎస్. టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. వివిధ జిల్లాల నుండి ఎంపికైన వీఆర్వోలు మధ్యాహ్నం రెండు గంటల లోపు హైటెక్స్ చేరుకునేలా ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సులను ఏర్పాటు- చేశామని చెప్పారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే వారికి దాదాపు 120 కి పైగా ఆర్టీసీ బస్సులు ఏర్పాటు- చేయాలని ఆర్.టి.సి ఎం.డి ని ఆదేశించారు. ఈ బస్సుల పార్కింగ్, ట్రాఫిక్ నిర్వహణను చేపట్టాలని సైబరాబాద్ కమిషనర్ ను ఆదేశించారు. టెలికాఫరెన్స్‌లో రోడ్డు భవనాలు శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, రెవిన్యూ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి, ఫైర్ సర్వీస్ డీజీ నాగిరెడ్డి, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ పాల్గొన్నారు.

బిసి బిల్లుకు అడుగడుగునా బిజెపి

# అడ్డంకులు

రాహుల్ ప్రధాని కావాలన్నది వైఎస్ కోరిక

వైఎస్ వర్ధంతి సందర్భంగా పిసిసి నివాళి



**హైదరాబాద్02(పిసిడబ్ల్యూ న్యూస్):** గవర్నర్‌ను కలిసేందుకు బిఆర్‌ఎస్ నేతలు వచ్చారు కానీ.. బిజెపి ముఖం చాటేసిందని టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. బిసి రిజర్వేషన్లపై సోమవారం గవర్నర్ వద్దకు అఖిలపక్షం వెళ్లిందని అన్నారు. గాంధీ భవన్‌లో మిగతా2లో...




# బీఆర్ఎస్ పార్టీ నుండి ఎమ్మెల్సీ కవిత సస్పెన్షన్

వారం రోజుల్లో 27,470 మెట్రిక్ టన్నుల

# యూరియా



సరఫరాలో రైతులకు ఇబ్బందులు రాకుండా పంపిణీ

5 రోజులలో పంట నష్టం సర్వే పూర్తి

అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశాలు

**హైదరాబాద్, 02(పిసిడబ్ల్యూ న్యూస్):** రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఎరువుల సరఫరా విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటు-ందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు స్పష్టం చేశారు. రైతులకు అవసరమైన యూరియాను అందుబాటు-లో ఉంచడానికి, కేంద్రంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నామని చెప్పారు. నిన్న ఒక్కరోజులోనే రాష్ట్రానికి 9,000 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా కాగా, ఈ రోజు మరో 5,000 మెట్రిక్ టన్నులు చేరనున్నాయని వెల్లడించారు. ఈ యూరియా రైల్వే రేక్ పాయింట్లయిన సనత్ నగర్, మిగతా2లో...

# ఉత్తరాదిలో వర్ష బీభత్సం

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 02(పిసిడబ్ల్యూ న్యూస్):** ఉత్తరాది రాష్ట్రాల్లో భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. వాగులు, వంకలు, నదులు ప్రమాదకర స్థాయిలో ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. యమునా ఉధృతితో ఢిల్లీ నగరం నీట మునిగింది. ఇప్పటికే ఇళ్లలోకి నీరు చేరుతోంది. దిల్లీలోని యమునా నదిలో నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. నదీ ప్రవాహక ప్రాంతాల్లో నివసించే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని అధికారులు సూచించారు. ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్‌ల్లో కొండచరియలు విరిగిపడి ఏడుగురు మృతిచెందారు. రాష్ట్రంలో పలుచోట్ల ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో సిమ్లాలోని వేర్వేరు ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడి తండ్రీ, కుమార్తె సహా ఐదుగురు మరణించారు. ఉత్తరాఖండ్‌లోని సోన్‌ప్రయాగ్ గౌరీకుండ్ మధ్య ఉన్న కేదార్‌నాథ్ జాతీయ రహదారిపై కొండచరియలు విరిగిపడి ఇద్దరు మృతిచెందారు. ఆరుగురు గాయపడ్డారు. దీంతో ఈ నెల 3 వరకు కేదార్‌నాథ్ యాత్రను అధికారులు తాత్కాలికంగా నిలిపివేశారు. ఉత్తరకాశీ జిల్లాలోని కమ్లా నదితో పాటు, దేహ్రాదూన్‌లోని శాలినీ నది, తెహ్రీ జిల్లాలోని అగ్లర్ నది, రుద్రప్రయాగ్‌లోని అలకనందా, మందాకిని నదులు ప్రమాదస్థాయిని మించి ప్రవహిస్తున్నాయి. పంజాబ్, హరియాణా, చండీగఢ్‌ల్లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిశాయి. లూథియానాలో అత్యధికంగా 216.70 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. పఠాన్‌కోట్, గుర్‌దాస్‌పుర్, ఫాజిల్కా, కపూర్థలా, తరన్‌తరన్, ఫిరోజ్‌పుర్, హోశియార్‌పుర్, అమృత్‌సర్ జిల్లాల్లోని పలు గ్రామాలు నీట మునిగాయి. జమ్మూ, పంజాబ్, హిమాచల్‌ప్రదేశ్‌లలో వరదల్లో చిక్కుకొన్న 5 వేల మందిని, 300 మంది పారామిలటరీ దళాల సిబ్బందిని రక్షించామని సైన్యం తెలిపింది. పంజాబ్‌లో ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఆ రాష్ట్ర గవర్నర్ గులాబ్ చంద్ కటారియాతో పాటు- ముఖ్యమంత్రి భగవంత్ మాన్‌తో అమిత్ షా ఫోన్‌లో మాట్లాడారు. మరోవైపు జమ్మూకశ్మీర్‌లో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి అధికారులతో సమీక్షించారు. వరదల్లో నష్టపోయిన పంజాబ్, జమ్మూకశ్మీర్‌లను కేంద్రం అన్ని విధాలా ఆదుకుంటుందని హామీఇచ్చారు.

# బీఆర్ఎస్ పార్టీ నుండి ఎమ్మెల్సీ కవిత సస్పెన్షన్



**హైదరాబాద్ సెప్టెంబర్ 02(పిసిడబ్ల్యూ న్యూస్):** ఎమ్మెల్సీ కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు పార్టీ అధికారికంగా బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి టీ రవీందర్ రావు, పార్టీ క్రమశిక్షణ వ్యవహారాల బాధ్యులు సోమ భరత్‌ప్రకటన విడుదల చేశారు. క్రమశిక్షణ ఉల్లంఘన కింద పార్టీ నుండి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సస్పెండ్ చేశారు. ప్రస్తుతం కవిత నిజామాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా కొనసాగుతున్నారు.ఎమ్మెల్సీ కవిత ఇటీవలి కాలంలో ప్రవర్తిస్తున్న తీరుతెన్నులు, కొనసాగిస్తున్న పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు బీఆర్ఎస్ పార్టీకి నష్టం కలిగించే రీతిలో ఉన్నందున పార్టీ అధిష్టానం ఈ విషయాన్నీ తీవ్రంగా పరిగణిస్తున్నది. పార్టీ అధ్యక్షులు కేసీఆర్ కవితను తక్షణం పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారని బీఆర్ఎస్ పార్టీ పేర్కొంది.కవిత కొంతకాలంగా పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న సంగతి తెలిసిందే. పార్టీ లైన్ దాటి కవిత పలు సందర్భాల్లో వ్యాఖ్యానించారు. కేసీఆర్ వెంట దెయ్యాలు ఉన్నారని గతంలో ఆమె వ్యాఖ్యానించారు. ఆ తర్వాత మాజీ మంత్రి జగదీశ్ రెడ్డిపై కూడా బహిరంగ విమర్శలు చేశారు. తాజాగా కాళేశ్వరం రిపోర్టుపై స్పందిస్తూ.. హరీశ్‌రావు, సంతోష్ రావుపై ఆమె తీవ్ర ఆరోపణలు చేశారు. కవిత వ్యాఖ్యలు పార్టీకి తీవ్ర నష్టం కలిగించే విధంగా ఉన్నాయని భావించిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కవితను సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు.

# ఘోష్ మిషన్ నివేదిక ఆధారంగా సిబిఐకి నో

(మొదటి పేజీ తరువాయి)

నివేదిక ఆధారంగా సీబీఐ దర్యాప్తు చేపడుతుందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. తదుపరి విచారణను న్యాయస్థానం అక్టోబర్ 7కి వాయిదా వేసింది. కాళేశ్వరం కమిషన్ నివేదిక ఆధారంగా తమపై చర్యలు తీసుకోకుండా.. ఆదేశాలు ఇవ్వాలని పిటిషన్‌లో కేసీఆర్, హరీష్‌రావు పేర్కొన్నారు. న్యాయస్థానంలో వారు వేసిన పిటిషన్లకు అర్హత లేదని అడ్వకేట్ జనరల్ ధర్మాసనం దృష్టికి తెచ్చారు.కాళేశ్వరం ప్రాజెక్టు రిపోర్ట్‌పై అసెంబ్లీలో చర్చించినట్లు- కోర్టు దృష్టికి ఏజీ తీసుకెళ్లారు. ఈ కేసును తెలంగాణ ప్రభుత్వం సీబీఐకి అప్పగించనున్నట్లు- హైకోర్టుకు తెలిపారు. ఇప్పటివరకూ వారిపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని న్యాయస్థానానికి స్పష్టం చేశారు. సీబీఐ విచారణ తర్వాత కేసీఆర్, హరీష్‌రావులపై చర్యలు ఉంటాయని హైకోర్టుకు అడ్వకేట్ జనరల్ వెల్లడించారు. కాగా, తదుపరి విచారణ వరకు వారిపై చర్యలు తీసుకోవద్దని రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

# సీఎం రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట

(మొదటి పేజీ తరువాయి)

పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రస్తుతం నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో ఈ కేసు పెండింగ్‌లో ఉంది. ఈ కేసును కొట్టివేయాలని హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన కోర్ట్.. రేవంత్ రెడ్డికి హాజరు మినహాయింపు ఇచ్చింది. తదుపరి విచారణ వచ్చే నెల 7వ తేదీకి వాయిదా వేసింది. మరోవైపు మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో తనపై నమోదైన కేసును కొట్టేయాలని పిటిషన్ దాఖలు చేశారు. సృజన్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని తెలంగాణ హైకోర్టు పీపీని ఆదేశించింది. తదుపరి విచారణ వచ్చే నెల 9కి వాయిదా వేసింది.

# వారం రోజుల్లో 27,470 మెట్రిక్ టన్నుల యూరియా

(మొదటి పేజీ తరువాయి)



వరంగల్, జడ్చర్ల, నాగిరెడ్డిపల్లి, మిర్యాలగూడ, కరీంనగర్, నిజామాబాద్ ప్రాంతాలకు చేరుకుంటు-ందని తెలిపారు. ఇంకా, వచ్చే వారం రోజుల్లో కరాయికల్, గంగవరం, ధామ్ర పోర్టుల ద్వారా మరో 27,470 మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి చేరనుందని తెలిపారు. ఈ ఎరువులను రైతులకు ఎటు-వంటి ఇబ్బందులు కలగకుండా డిమాండ్ కు అనుగుణంగా పంపిణీ చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు- మంత్రిగారు పేర్కొన్నారు. రైతులకు ఎరువుల కొరత ఉండకుండా, అవసరమైన చోట తక్షణమే అందేలా సమన్వయం చేయాలని అధికారులు కృషి చేయాలని ఆదేశించారు.అదేవిధంగా ఇటీ-వల వర్షాల కారణంగా జరిగిన పంట నష్టానికి పరిహారం చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు. రైతులకు ఎటు-వంటి అన్యాయం జరగకుండా, సకాలంలో సహాయం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. అందుకోసం పంట నష్టం సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని, 5 రోజుల్లోపు పంటనష్టంపై పూర్తి నివేదికను పూర్తి చేయాల్సిందిగా సంబంధిత అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేసినట్లు- మంత్రిగారు వెల్లడించారు. రైతుల సంక్షేమం, వారి పంటల రక్షణ రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని మంత్రి పునరుద్ఘాటించారు.

# సవాళ్లు ఎదురైనా..భారత్ 7.8 శాతం వృద్ధి రేటు

**పరోక్షంగా అమెరికా సుంకాలపై ఘాటు వ్యాఖ్యలు**

**సెమీకాన్ ఇండియా సదస్సులో ప్రధాని మోడీ**

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 02(పిసిడబ్ల్యూ న్యూస్):** ఎన్ని సవాళ్లు ఎదురైనప్పటికీ భారత్ 7.8 శాతం వృద్ధి రేటును సాధించిందని.. దేశ ఆర్థిక వ్యవస్థ అంచనాలను మించి రాణిస్తోందని ప్రధాని మోడీ అన్నారు. దిల్లీలోని యశోభూమిలో నిర్వహించిన సెమీకాన్ ఇండియా 2025 సదస్సులో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికా విధిస్తున్న సుంకాలను ఉద్దేశిస్తూ.. ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇతరుల ఆర్థికస్వార్థం వల్ల ప్రపంచ పరిస్థితుల్లో అనిశ్చి తి నెలకొన్నప్పటికీ భారత్ మాత్రం స్థిరంగా అభివృద్ధి వైపు ముందడుగు వేస్తోందన్నారు. ప్రపంచంలోని వివిధ కంపెనీలు మేకిన్ ఇండియా కోసం భారత్‌కు రావాలని.. ప్రపంచం కోసం తయారీలు చేపట్టాలని పిలుపునిచ్చారు. సెమీకాన్ ఇండియా 2025 సదస్సులో 40 దేశాల ప్రతినిధులు పాల్గొనడంపై సంతోషం వ్యక్తంచేశారు. తమ ప్రభుత్వ పాలనలో భారత్‌లో రాజకీయ స్థిరత్వం, ఆర్థిక స్థిరత్వం, విధానా ల్లో పారదర్శకత వంటి పలు మార్పులు చోటు చేసుకున్నాయని అన్నారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత్.. త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని విశ్వాసం వ్యక్తంచేశారు. ఈ వృద్ధి కేవలం ఒకే రంగానికి పరిమితం కాకుండా అన్నిరంగాల్లో కనిపిస్తో ందని మోదీ అన్నారు. ఆర్థిక స్వార్థం వల్ల ఎదురయ్యే సవాళ్లు ఎదుర్కొంటామని ప్రధాని మోడీ అన్నారు. జూన్ త్రైమాసికంలో భారతదేశం బలమైన ఆర్థిక పనితీరును కనబరిచిందని ప్రశంసించారు. ఆర్థిక స్వార్థం ద్వారా నడిచే సవాళ్లను దేశం ఎలా ఎదుర్కొందో ఇదే చక్కని ఉదాహరణ అన్నారు. భారత్ 7.8 శాతం వృద్ధి రేటును సాధించిందని.. దేశ ఆర్థిక వ్యవస్థ అంచనాలను మించి రాణిస్తోందన్నారు. ఇక భారతదేశంలో సెమీకండక్టర్ భవిష్యత్తును నిర్మించ డానికి అంతర్జాతీయ సమాజం సిద్ధంగా ఉందనే స్పష్టమైన సందేశాన్ని సెమికాన్ ఈవెంట్ పంపిందని తెలిపారు. తాము మేడిన్ ఇండియా ఉత్పత్తులను వినియోగిస్తున్నట్లు- ప్రపంచదేశాలన్నీ చెప్పుకొనే రోజు త్వరలోనే రానుందని పేర్కొన్నారు. ప్రస్తుతం దేశంలో ఐదు సెమీకండక్టర్ యూనిట్ల నిర్మాణం వేగంగా జరుగుతోందని అన్నారు. ఇటీవల జపాన్ పర్యటనకు వెళ్లిన ప్రధాని మోదీ భారత్-జపాన్ సంయుక్త ఆర్థిక సదస్సు లో ప్రసంగించారు. సెమీకండక్టర్ల పరిశ్రమల నుంచి స్టార్టప్‌ల వరకూ జపాన్ భారత్‌కు అత్యంత కీలక భాగస్వామిగా ఉందని ప్రధాని పేర్కొన్నారు. జపాన్ సంస్థలు భారత్‌లో 40 బిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడులు పెట్టాయని గుర్తుచేశారు. జపాన్ ప్రధాని ఇషిబాతో ఏఐ, సెమీ కండక్టర్లు, బుల్లెట్ రైలు, పెట్టుబడులే అజెండాగా ద్వైపాక్షిక చర్చలు జరిపారు.

# గ్లోబల్ లాజిస్టిక్స్ హబ్‌గా ఆంధ్రప్రదేశ్

(మొదటి పేజీ తరువాయి)

స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలలో భాగంగా ఏపీని గ్లోబల్ లాజిస్టిక్స్ హబ్‌గా తీర్చిదిద్దుతాం అని అన్నారు. ఏపీ మారిటైమ్ లాజిస్టిక్స్ రంగంలో ఉన్న అవకాశాలు, పోర్టు కార్గో హ్యాండ్లింగ్ మౌలిక సదుపాయాల కల్పన, రోడ్- రైలు కనెక్టివిటీలపై సమావేశంలో చర్చించారు. పోర్టుల పరిధిలో ఉన్న వివిధ ప్రాంతాలు, హింటర్ ల్యాండ్ కనెక్టివిటి, కార్గో రవాణా అంశాల గురించి మాట్లాడారు. రాష్ట్రంలోని వివిధ ఓడరేవుల్లో టెర్మినళ్ల ఆధునీకరణ, కోల్డ్ చైన్ సదుపాయాలు, షిప్ బిల్డింగ్ మరమ్మతులు, ఎయిర్ కార్గో కనెక్టివిటీ- అంశాలపై సీఎం సుదీర్ఘంగా చర్చించారు. మారిటైమ్ లాజిస్టిక్స్‌లో అంతర్జాతీయంగా అనుసరిస్తున్న ప్రమాణాలు, ఏపీలో ఉన్న అవకాశాలు, పెట్టుబడుల గురించి సమావేశంలో ఆయన వివరించారు. ప్రతీ పోర్టుకూ కనెక్టివిటీ మాస్టర్ ప్లాన్ రూపొందించాలని అన్నారు. రాష్ట్రంలో లాజిస్టిక్స్ యూనివర్శిటీ, సివిల్ ఏవియేషన్ యూనివర్సిటీ త్వరలో ఏర్పాటు- చేస్తామని సీఎం చెప్పారు. లాజిస్టిక్స్ పార్కుల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. విశాఖ, అమరావతి, తిరుపతి రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలు ఎయిర్ కార్గో రవాణాకు అనుకూలంగా మారుస్తామన్నారు. జీఎస్డీపీలో లాజిస్టిక్స్ రంగం వాటా 3 శాతానికి పెంచుకునే అవకాశం ఉందన్నారు. పోర్ట్ ఆధారిత ఎకానమీపైనే ఇప్పుడు ప్రధానంగా దృష్టి పెట్టామన్నారు. అనకాపల్లిలో ఆర్సెలార్ మిట్టల్ త్వరలోనే స్టీల్ ప్లాంట్ ఏర్పాటు- చేస్తున్నట్లు- తెలిపారు. విశాఖ పోర్టు ద్వారా ఇనుప ఖనిజాన్ని తెచ్చుకుంటారు. దానికి అనుబంధంగా టౌన్ షిప్, ఇతర ఆర్థిక కార్యకలాపాలు చేపట్టనున్నట్లు- చెప్పారు. మూలపేట, మచిలీపట్నం, రామాయపట్నం కాకినాడ సెజ్ వంటి ప్రాంతాల్లో మొత్తంగా 10 వేల ఎకరాల భూమి ఈ అవసరాల కోసం వినియోగిస్తామని పేర్కొన్నారు. ప్రస్తుతం 90 శాతం కార్గో అంతా బల్క్‌లోనే ఉందని, త్వరలో కంటైనర్ కార్గోగా మారాలని చెప్పారు. దుగరాజపట్నం సహా వివిధ ప్రాంతాల్లో షిప్ బిల్డింగ్, రిపైర్లు, కం-టైనర్లు, షిప్ రీసైక్లింగ్ పరిశ్రమలు పెట్టేందుకు అవకాశం ఉందన్నారు. డిజిటల్ లాజిస్టిక్స్, కార్గో ట్రాకింగ్ వంటి సాంకేతికతలు రావాలి, పోర్టులు గ్రీన్ హబ్స్‌గా మారాలని చెప్పారు. ఏపీలో రైల్ లింక్డ్ టెర్మినళ్లు ఏర్పాటు- చేసేందుకు అవకాశం ఉందన్నారు. లాజిస్టిక్స్ కార్పోరేషన్‌ను కూడా ప్రత్యేకంగా ఏపీలో ఏర్పాటు చేస్తున్నామన్నారు. 2046 నాటికి పోర్టులన్నీ పూర్తయ్యేలా ప్రణాళికలు సిద్ధం చేశాం. ప్రతి 50 కి.మీ దూరానికి ఒక పోర్టు ఉండేలా చూస్తాం. ఫార్మా, ఆక్వా ఉత్పత్తుల ఎగుమతిలో ఏపీదే అగ్రస్థానం. వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతిలోనూ మంచి వృద్ధి సాధిస్తున్నాం. మన పోర్టుల అభివృద్ధికి సహజసిద్ధ వనరులు ఉన్నాయి. షిప్‌బిల్డింగ్ విషయంలో మనదేశం చాలా వెనుకబడి ఉందని సీఎం చంద్రబాబు అన్నారు. ఎయిర్‌కార్గో వసతులు అభివృద్ధి చేయాలని ఈ సందర్భంగా లాజిస్టిక్ సంస్థల ప్రతినిధులు కోరారు. ఈ సమ్మిట్‌లోనే ఎయిర్‌కార్గో ఫోరమ్ ఇండియా లోగోను సీఎం ఆవిష్కరించారు. దాదాపు 20 కంపెనీల సీఈవోలు సదస్సులో పాల్గొన్నారు.సమావేశంలో మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, డోలా బాలవీరాంజనేయ స్వామి, మారి-టైమ్ బోర్డు అధికారులు పాల్గొన్నారు.

# ఉచిత విద్యుత్ అంటే వైఎస్

(మొదటి పేజీ తరువాయి)

వైఎస్సార్ మెమోరియల్ అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రైతుల విద్యుత్ బకాయిలు రద్దు చేయడంతో పాటు-, వారిపై కేసులు కొట్టివేసి వైఎస్సార్ గొప్ప నిర్ణయం తీసుకున్నారని కొనియాడారు. ఉచిత విద్యుత్ ఎవరు ఇచ్చినా ఆయన పేరే గుర్తుకు తెచ్చుకుంటారని చెప్పారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి రూ.2లక్షలు ఉంటే రూ.10లక్షలు చేశాం. అధికారంలోకి వచ్చిన 3 నెలల్లోనే రైతుల రుణమాఫీ అమలు చేశాం. కేంద్ర ప్రభుత్వం సహకారం లేకపోవడంతో రాష్ట్రంలోని రైతులకు యూరియా సమస్య వచ్చింది. సుభాష్ పాలేకర్ చెప్పినట్లు- సేంద్రియ వ్యవసాయం చేస్తే ఉపయోకరంగా ఉంటుంది. ఆ దిశగా రసాయన వ్యవసాయం నుంచి సేంద్రీయ వ్యవసాయం వైపు అడుగులు వేయాలని అన్నారు. వైఎస్సార్‌తో తనకున్న అనుబంధాన్ని, ఆయన పాలన స్ఫూర్తిని గుర్తుచేసుకున్నారు. స్నేహానికి, పాలనకు వైఎస్సార్ ఒక నిలువుటద్దమని, ఆయన ఆశయాలను తమ ప్రభుత్వం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నప్పుడు చాలా మంది మిత్రులుగా మన చుట్టూ చేరతారు. కానీ అధికారం పోగానే ఆ మిత్రులు కూడా మాయమైపోతారు. అయితే, వైఎస్సార్-కేవీపీల స్నేహం అలాంటిది కాదు. విద్యార్థి దశ నుంచి వైఎస్సార్ మరణం వరకు కేవీపీ ఆయనకు తోడుగా నిలిచారు. ఇప్పటికీ వైఎస్సార్ ఆలోచనలనే కేవీపీ కొనసాగిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. నేను సీఎం అయ్యాక వారానికి ఒకరిద్దరు నన్ను కలిసి, 'అన్నా, నేను మీకు కేవీపీలా పనిచేస్తా, అన్నీ నేనే చూసుకుంటా' అని చెబుతుంటారు. నేను వారికి ఒకటే చెప్పాను.. ఈ తరానికి వైఎస్ ఒక్కరే ఉంటారు.. కేవీపీ కూడా ఒక్కరే ఉంటారు. ఎవరూ కేవీపీ కాలేరు. అందుకు సర్వం వదులుకోవడానికి సిద్ధంగా ఉండాలి. వైఎస్సార్ సైతం తనపై వచ్చిన తప్పిదాలను తన ఖాతాలో వేసుకొని, జరిగిన మేలును కేవీపీ ఖాతాలో వేసే గొప్ప మనసున్న వ్యక్తి అని రేవంత్ రెడ్డి ఉద్వేగంగా ప్రసంగించారు.వైఎస్సార్ రైతుల గుండెల్లో చెరగని ముద్ర వేశారని, ముఖ్యమంత్రులు మారినా ఆయన ప్రవేశపెట్టిన పథకాలను మార్చే సాహసం కూడా చేయలేని విధంగా వాటిని తీర్చిదిద్దారని సీఎం అన్నారు. 'వైఎస్సార్ స్ఫూర్తితోనే మేము రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిధిని రూ.10 లక్షలకు పెంచాం. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని కూడా కొనసాగిస్తున్నాం. రాష్ట్రంలో మూడు కోట్ల పది లక్షల మందికి సన్న బియ్యం అందిస్తున్నామంటే, ఆ స్ఫూర్తి కూడా వైఎస్సార్‌దేనని స్పష్టం చేశారు. దాన్ని పూర్తి చేసే బాధ్యత మా ప్రభుత్వం తీసుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. గోదావరి జలాలు చేవెళ్ల నుంచి ప్రాణహిత వరకు తరలించాలని వైఎస్సార్ ఆలోచన చేశారు. గోదావరిపై తుమ్మిడిహెట్టి ప్రాజెక్ట్ మేమే కడతాం. ఫ్లోరైడ్ వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతుంటే.. వాటిని అధిగమించడానికి రూ.2వేల కోట్లతో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును చేపట్టారు. అది పూర్తయితే నల్గొండ జిల్లాలో 3.60లక్షల ఎకరాలకు సాగు, తాగునీరు వచ్చేది. ఎస్ఎల్‌బీసీ పూర్తి చేసి నల్గొండ ప్రజల రుణం తీర్చుకుంటాం. ఈదేశానికి రాహుల్‌గాంధీని ప్రధాని చేయాలని వైఎస్సార్ అనే వారు. ఆయన కోరిక తీర్చే బాధ్యతను నేను, షర్మిల, కేవీపీ సహా మేమంతా తీసుకుంటాం. ప్రజల సహకారం కూడా కావాలని రేవంత్‌రెడ్డి అన్నారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క,మంత్రి శ్రీధర్‌బాబు, కేవీపీ రామచందర్‌రావు తదితరులు హాజరయ్యారు. ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సభికుల మధ్యలోనే కూర్చొని కార్యక్రమాన్ని వీక్షించారు.

# బిసి బిల్లుకు అడుగడుగునా బిజెపి అడ్డంకులు

(మొదటి పేజీ తరువాయి)

మహేష్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. బిసి ఓట్లతో గెలిచిన నాయకులు ఎందుకు స్పందించట్లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం 3 చట్టాలు తెచ్చినా బిజెపి అడ్డుపడుతోందని మండిపడ్డారు. బిసి నాయకులమని, బిసి బిడ్డలం అని చెప్పుకునే అర్హత ఎక్కడిదని నిలదీశారు. మాజీ సిఎం కెసిఆర్ కుటుంబం రాష్ట్ర ప్రజల సొత్తు దోచుకుంటుందని, ప్రజా క్షేత్రంలో బిఆర్ఎస్ కు శిక్షపడిందని విమర్శలు గుప్పించారు. ఘోష్ కమిషన్ నివేదికపై తదుపరి చర్యల నిర్ణయం బిజెపిపై ఉందని, బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఎమ్మెల్సీ కవిత భాగస్వామిగా ఉన్నారని తెలియ జేశారు. కాళేశ్వరం అవినీతిపై చర్యలు తీసుకోవాలని కెసిఆర్ ను కవిత ఎప్పుడైనా అడిగారా? అని, కవితకు ఈ రోజు కనబడుతున్న అవినీతి ఆ రోజు ఎందుకు కనబడలేదని మహేష్ గౌడ్ అని ప్రశ్నించారు. పంపకాల్లో తేడా జరిగి ఉండవచ్చని.. అవినీతి జరిగింది వాస్తవమని, వాటాల్లో తేడా తప్ప.. ప్రజా సొమ్ము దుర్వినియోగం జరిగిందనేది వాస్తవం అని మహేష్ కుమార్ గౌడ్ విమర్శలు గుప్పించారు. ఇకపోతే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలని దివంగత ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి చిరకాల కోరిక అని మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. వైఎస్ఆర్ తన కోరిక తీరకుండానే తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ తప్పకుండా ప్రధాని అవుతారని మహేశ్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. నేడు వైఎస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతి. ఆ కోరిక తీరకుండానే ఆయన వెళ్లిపోయారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ప్రతి పౌరుడు రాజశేఖరరెడ్డిని చిరస్మరణీయంగా గుర్తుంచుకుంటారు. రైతే ద్యేయంగా పాలన చేసినటు-వంటి గొప్ప వ్యక్తిఆ ఆయన. కింది స్థాయి నుంచి పై స్థాయి వరకు ప్రతి కార్యకర్త వైఎస్ఆర్‌ను గుర్తుంచుకుంటారు' అని చెప్పారు. కేవీపీ రామచంద్రరావు, దానం నాగేందర్ మహానేత వైఎస్ఆర్ సేవలను గుర్తుచేసుకున్నారు. వైస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులు ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద నివాళులర్పించారు. వైఎస్ఆర్ సతీమణి విజయమ్మ, కుమారుడు వైఎస్ జగన్, కోడలు వైఎస్ భారతిలు నివాళులు అర్పించారు. మత పెద్దలు నిర్వహించే ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. వర్ధంతి సందర్భంగా వైసీపీ నేతలు మహానేతను స్మరించుకున్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు హైదరాబాదీల మృతి

**హైదరాబాద్ సెప్టెంబర్ 02(పిసిడబ్ల్యూ న్యూస్):** లండన్‌లో జరిగిన వినాయక నిమజ్జనం రెండు కుటుంబాల్లో విషాదం నింపింది. నిమజ్జనానికి వెళ్లి తిరిగి వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు హైదరాబాద్ వాసులు మృతిచెందారు. వినాయక నిమజ్జనానికి వెళ్లి వస్తుండగా రెండు కార్లు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. మృతులను నాదర్‌గుల్‌కు చెందిన తర్రె చైతన్య (23), ఉప్పల్‌కు చెందిన రిషితేజ (21)గా గుర్తించారు. ఈ ఘటనలో మరో ఐదుగురికి గాయాలయ్యాయి. క్షతగాత్రులు అక్కడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. బాధితులంతా తెలుగు రాష్ట్రాలకు చెందినవారిగా గుర్తించారు. నాదర్‌గుల్‌కు చెందిన తర్రె ఐలయ్య, మంగమ్మల చిన్నకుమారుడు చైతన్య. బీ-టె-క్ పూర్తిచేసిన ఆయన.. ఉన్నత చదువుల కోసం 8 నెలల క్రితం లండన్ వెళ్లాడు. వినాయక ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకుని 8 మంది స్నేహితులతో రెండు కార్లలో నిమజ్జనానికి బయల్దేరారు. తిరిగి వస్తున్న సమయంలో వీరి కార్లు ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో చైతన్య, రిషితేజ మృతిచెందారు. ఈ ఘటనకు సంబంధించి సోమవారం రాత్రి కుటుంబసభ్యులకు సమాచారం అందింది. వీరి మృతితో కుటుంబసభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. ఈ ఘటనతో చుట్టుపక్కల వారు కూడా కన్నీరు మున్నీరయ్యారు.

# వరంగల్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం





**వరంగల్, సెప్టెంబర్ 02(పిసిడబ్ల్యూ న్యూస్):** బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, అపర భగీరథుడు కేసీఆర్ ప్రతిష్ఠాత్మక కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ కుట్రలకు, సీబీఐ విచారణ నిర్ణయానికి వ్యతిరేకంగా వరంగల్ చౌరస్తా వద్ద భారీ నిరసన కార్యక్రమం జరిగింది. ఈ భారీ నిరసన కార్యక్రమానికి గ్రేటర్ వరంగల్ తొలి మేయర్ మరియు వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నన్నపనేని నరేందర్ అధ్యక్షత వహించారు. అనంతరం సభను ఉద్దేశించి నన్నపునేని నరేందర్ మాట్లాడుతూలి కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ ప్రజల కలల ప్రాజెక్టు, రైతుల ప్రాణాధారం. మా ప్రియతమ నాయకుడు కేసీఆర్ నిర్మించిన ఈ ప్రాజెక్టు వల్ల లక్షల ఎకరాలు సస్యశ్యామలమయ్యాయి. రైతుల చెమటతో పండిన పంటలు నిండుగా పండాయి. కానీ విచారకరం ఏమిటంటే –ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , తెలంగాణ రైతుల మేలు పక్కన పెట్టి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తొత్తుగా మారి కాళేశ్వరం ప్రాజెక్టుపై కుట్రలు చేస్తున్నారు. సీబీఐ విచారణ పేరుతో ప్రాజెక్టును కేంద్రానికి తాకట్టుపెట్టి, రాష్ట్ర గౌరవాన్ని, రైతుల భవిష్యత్తును రాజకీయాల బలి పీఠంపై ఉంచారు. ఇది క్షమించరాని తప్పు కాళేశ్వరం రైతుల ఆస్తి – రేవంత్ చేతికి బానిస కాదు!"కాళేశ్వరం తెలంగాణ గౌరవం – సీబీఐ ఆటల బలి కాదు!" రైతు నీరు కాపాడాలి – కుట్రలను అడ్డుకోవాలి!"బీఆర్ఎస్ పార్టీ ఎప్పటికీ రైతు పక్షాన నిలిచిందని, ఎప్పటికీ నిలుస్తుందని స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టును కాపాడే వరకు, తెలంగాణ రైతు భవిష్యత్తు సురక్షితం అయ్యే వరకు పోరాటం ఆగదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ తూర్పు పరిధిలోని 24 డివిజన్ల సంబంధించిన కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు ఇన్చార్జిలు ముఖ్య నాయకులు విభజన నాయకులు మహిళా నాయకురాలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో భారీగా పట్టుబడిన గంజాయి








**హన్మకొండ సెప్టెంబర్ 02(పిసిడబ్ల్యు న్యూస్):** సోమవారం వరంగల్ టీం ఎస్ ఐ ఖానాపూర్ కి చిలకమ్మ నగర్ దాటిన తర్వాత ఎడమ వైపు ఉన్న చిలుకల గుట్ట ఏరియాలో తెల్లని బస్తా సంచులు గుట్టపై నుంచి కిందకు దించుతున్నారు అని సమాచారం రాగ, ఇట్టి సమాచారం పై డ్రగ్ కంట్రోల్ టీం మరియు ఎస్ ఐ ఖానాపూర్ తన సిబ్బందితో అక్కడికి వెళ్లి చూడగా, నలుగురు వ్యక్తులు నాలుగు గంజాయి సంచులు, ఒక నెంబర్ ప్లేట్ లేని పల్సర్ బండి ఉండగా, వెంటనే వారిని అదుపులో తీసుకొని పంచుల సమక్షంలో నలుగురిని విచారణ చేయగా వారి వివరాలు 1) అందాల పాండు రెడ్డి ఏ పాండు ఏ నాయుడు, 2) గుల్లారి మునిరాజ్, తండ్రి: జగన్నాథ్,3) కొప్పు కోటయ్య, తండ్రి: సన్నాసిరావు మరియు 4) భూక్య సాయికుమార్ ఏ సాయి, తండ్రి: నాగులు అని తెలిపి కూలీ / వ్యవసాయం పనులు చేయడం వలన వచ్చే డబ్బులు జీవనానికి సరిపోక పోవడంతో తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకొని గత కొన్ని రోజుల నుండి రమేష్ గిల్ల మడుగుకు మరియు మజ్జి కృష్ణ ఇద్దరు గంజాయిని అమ్ముతుంటారు. విరు చెప్పిన విధంగా గంజాయిని వెహికిల్ లోడ్ చేస్తే వారికి ఎక్కువ మొత్తం డబ్బులు ఇస్తానని చెప్పగా, పాండు రెడ్డి, మునిరాజ్, కోటయ్య, నాయేని రమేష్ లు సరే ఒప్పుకోని, గత కొంత కాలంగా వాళ్లు చెప్పిన స్థలంలో గంజాయి వెహికల్ లోడ్ చేసేవారు దానికి వారికి ఒక్కొక్కరికి 10,000/- రూపాయలు ఇచ్చేవారు. ఇదే క్రమము లో గుర్రాలు రమేష్ తాను గుర్రాలు గ్రామం ఇంకా సమీప అడవులలో పండించిన గంజాయిని కొని కూలీల ద్వారా కలిమల ఏరియా నుండి ఆంధ్ర బార్డర్ లోని మెయిన్ రోడ్డు కు చేరవేసి అక్కడినుండి దానిని అమ్మేవాడు, రమేష్ గుర్రాలూరు లోనే ఉండేవాడు రమేష్ తరపున మజ్జికృష్ణ గంజాయిని కొనే వాళ్లకు అమ్మి డబ్బులు తీసుకుని వీరికి కూలి డబ్బులు ఇచ్చేది, మిగతా డబ్బులు రమేష్ కు ఇచ్చేవాడు. ఇదే క్రమములో తేదీ: 21.08.2025 రోజున 60 గంజాయి ప్యాకెట్లను సాయి కుమార్ తీసుకువచ్చిన కారులో నింపినారు. తేదీ: 27.08.2025 రోజున రమేష్ మరియు కృష్ణ ఫోన్ చేసి ట్రాలీలో గంజాయి లోడ్ చేసేది ఉన్నది రమ్మని చెప్పగా, పాండు, ముని రాజ్ కోటయ్య మరియు నాయిని రమేష్ లము కలిసి తులసిపాక మెయిన్ రోడ్ లో రమేష్ వద్దకు వెళ్లగా, తేదిబీ28.08.2025 రోజున తులసిపాక మెయిన్ రోడ్ ప్రక్కన అడవిలో దాచిపెట్టిన గంజాయిని చూపించి నంబర్ లేని ట్రాలీలో లోడ్ చేయమని రమేష్ చెప్పనాడు, వారు చెప్పిన విధంగా గంజాయిని అట్టి ట్రాలీలో లోడ్ చేసిన తరువాత అప్పుడు రమేష్ వీరితో మీరు నలుగురు కలిసి ఇదే ట్రాలీలో వెళ్లి గంజాయిని సాయికుమార్ కు అప్ప చెప్పి రమ్మని చెప్పగా, ఈ నలుగురు అదే ట్రాలీలో ఎక్కి భద్రాచలం, ఇల్లందు మీదుగా వరంగల్ వైపు ప్రయాణం చేస్తూ వస్తుండగా హైవే మీద పోలీసు వారు ఎక్కువగా ఉంటారని తెలుసుకొని, గంగారం మీదుగా కొత్తగూడ నర్సంపేట వైపు వస్తుండగా, పాకాల చెరువు దాటినా తరువాత కొద్ది దూరం లో, చీకటి పడుతుండగా పోలీసు వారు ఎక్కువగా ఉండి వాహనాల తనిఖీ చేస్తున్నారు. వీరు పోలీసు వారిని దూరము నుండి గమనించి ట్రాలీని ఆపుకొని ఇట్టి విషయాన్ని కృష్ణకు ఫోన్ చేసి చెప్పగా, పోలీసు వారు పట్టుకుంటే ట్రాలీ కూడా పోతుందని చెప్పి గంజాయిని ఎవరికి కనిపియకుండా అడవిలో దాచి పెట్టమని చెప్పగా, అట్టి ట్రాలీని వెనుకకు తిప్పుకొని అక్కడ నుండి సుమారు 5 కిలోమీటర్ ల దూరంలో ఒక గ్రామం దాటినా తరువాత ఎడమ వైపున ఉన్న ఒక్క బోర్డు ప్రక్కన గల గుట్ట పైకి తీసుకుని వెళ్లి గంజాయిని ఎవరికీ కనపడకుండా గుట్ట పైన దాచిపెట్టి దాని పైన ఒక కవర్ తో కప్పిపెట్టి, అదే ట్రాలీలో వాళ్ళ ఉరికి వెళ్లిపోయినారు. తరువాత నిన్నటి రోజున రమేష్ ఇతనికి ఫోన్ చేసి గంజాయిని కొనడానికి సాయి కుమార్ పార్టీని తీసుకొని వస్తున్నాడు, మీరు వెళ్లి గంజాయిని దాచిన ప్రదేశము ను సాయికుమార్ కు చూపెట్ట మని చెప్పగా మంగళవారం ఇతను, మునిరాజ్, కోటయ్యలు మజ్జి కృష్ణ పల్సర్ బండిమీద గంజాయిని దాచిన ప్రదేశము గుట్ట వద్ద ఉండగా, అక్కడికి సాయికుమార్ వచినాడు, అతను వీరితో మీరు దాచిపెట్టిన గంజాయి ని చూపెట్టితె నేను బండి మాట్లాడుకొని గంజాయి తీసుకోని పోతాను అని చెప్పగా, గంజాయి దాచిన దగ్గరకు అందరు అట్టి ప్రదేశాముకు వెళ్లి చూడగా, అట్టి ప్రదేశలో దాచిపెట్టిన గంజాయి మూటలు అలగె ఉండి వాటి పైన వర్షం పడితే తడవకుండా ఉండే విదంగా, కప్పిన కవర్ అలాగే ఉంది. ఇవె కాకుండా ఇంక గుట్ట పైన ఇంక 19 గంజాయి మూటలు ఉన్నాయి అని చెప్పి మేము వారితో పాటు గుట్ట పైకి వెళ్తే గంజాయి దాచి పెట్టిన ప్రదేశాన్ని చూపిస్తామని చెప్పగా, పంచుల సమక్షంలో పంచనామ నిర్వహించి స్వాదిన పరుచుకున్న మొత్తం 23 సంచులలో గంజాయి బరువు 763.845 కిలోలు, ఇట్టి మొత్తం ఎండు గంజాయి విలువ, కేజీ రూ. 50,000/- చొప్పున, మొత్తం రూ. 3,81,92250/- ఉంటుంది. నేరస్తులను తదుపరి చట్టరీత్యా తగు చర్య నిమిత్తంకేసు నమోదు చేసినారు. గంజాయి ని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ జితేందర్ రెడ్డి, డ్రగ్స్ కంట్రోల్ టీం ఇన్స్పెక్టర్ సతీష్, ఆర్.ఐ శివాకేశవులు,ఏఏ ఓ సల్మాన్ పాషా,ఆర్. ఎస్. ఐ లు పూర్ణ చందర్, మనోజ్, నాగరాజు, ఏ. ఎస్. ఐ సుబ్బిరామిరెడ్డి, కానిస్టేబుళ్ళు నజీర్ అహ్మద్, రజాన్ పాషా, రబ్బానీ, అమరేశ్వర్,రాజ్ కుమార్, జావీద్, రమేష్, సృజన్, బాలాజీ, రాంచందర్ లను పోలీస్ కమిషనర్ అభినందించారు

# జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి

## జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ వి.బి.నిర్మలా గీతాంబ




**హన్మకొండ సెప్టెంబర్ 02(పిసిడబ్ల్యు న్యూస్):** జాతీయ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాలానుసారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వరంగల్- సెప్టెంబర్,13వ తేదీ శనివారం రోజున జాతీయ లోక్ అదాలత్ ను నిర్వహించ తలపెట్టామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ వరంగల్ వి.బి.నిర్మలా గీతాంబ తెలియజేశారు. ఈ సందర్భంగా న్యాయ సేవా సదనం బిల్డింగ్ లో రెండు వేర్వేరు సమావేశాల ను నిర్వహించడం జరిగింది. మొదటగా వరంగల్ బార్ అసోసియేష న్ న్యాయ వాదులు, ఇన్సూరెన్స్ సంబంధ, చిట్ ఫండ్ కంపెనీ మరియు బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆ తర్వాత వరంగల్ జిల్లా వివిధ న్యాయమూర్తులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడు తూ " సెప్టెంబర్ 13, శనివారం రోజున నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ లో రాజీ పడదగు క్రిమినల్, సివిల్, వివాహ /కుటుంబ తగాదా కేసులు, మోటార్ వెహికల్ యాక్ట్, బ్యాంకు, చిట్ ఫండ్, ఎక్సైజ్ కేసులు, ఎలక్ట్రిసిటీ సంబంధ కేసులను మరియు రాజీ పడదగు ఇతర కేసులు పరిష్కరించు టకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కనుక ఇన్సూరెన్స్ బ్యాంకు మరియు చిట్ ఫండ్ అధికారులు కోర్టులలో పెండింగ్ లలో ఉన్న తమ తమ కేసులను అధిక సంఖ్యలో పరిష్కరించుకొని లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని కోరారు. కోర్టులలో లేని కేసులను ప్రీ- లిటిగేషన్ ద్వారా న్యాయసేవాధికార సంస్థలో పరిష్కరించు కోవాలని తెలిపారు. ప్రి-లిటిగేషన్ కేసుల విషయాలలో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ని సంప్రదించాలని తెలిపారు. ఇన్సూరెన్స్, బ్యాంక్ మరియు చిట్ ఫండ్ కేసుల పరిష్కారం కొరకు ఏవైనా సలహాలు, సూచనలు అవసరమై నట్లయితే న్యాయసేవాధి కార సంస్థను నేరుగా సంప్రదించి ఉచిత సలహాలు పొందవచ్చునని తెలిపారు. ఈ సందర్భంగా లోక్ అదాలత్ పట్ల వారి వారి సందేహాలను నివృత్తి చేయడం జరిగింది. ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకుని, ఎక్కువ కేసులు పరిష్కరించ బడుటకు న్యాయ వాదులు, చిట్ ఫండ్, బ్యాంకు ఇన్సూరెన్స్ అధికారులు సహకరించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. కావున కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకునేలా సహకరించాలని కోరారు. జాతీయ లోక్ అదాలత్ లో అధిక కేసుల పరిష్కారానికి తేదీ: 01.09.2025 నుండి ప్రి-లోక్ అదాలత్ ను న్యాయ సేవాధికార సంస్థ, వరంగల్ ఆధ్వర్యంలో ప్రారంభించామని తెలిపారు. ఈ ప్రి-లోక్ అదాలత్ కక్షిదారుల కేసును ఇరుపక్షాల అంగీకారంతో రాజీమార్గం ద్వారా పరిష్కరించు కోవడానికి సులభతరం అవుతుందని భావిస్తున్నా ము. ఈ కార్యక్రమంలో కో-ఆపరేటివ్ సొసైటీ ట్రిబ్యునల్ కోర్టు చైర్మన్-న్యాయమూర్తి నారాయణ బాబు, న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి యం. సాయి కుమార్, వరంగల్ జిల్లా న్యాయ మూర్తులు, వరంగల్ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు వలుస సుధీర్, బ్యాంకు, ఇన్సూరెన్స్, చిట్ ఫండ్ అధికారులు, న్యాయ వాదులు పాల్గొన్నారు.

# పిట్టవాడలో ఘనంగా మహా అన్నదానం...



**పరకాల,సెప్టెంబర్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని పరకాల పట్టణంలోని 12వ వార్డులో పిట్ట వాడ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టారు .మహా అన్నదాన కార్యక్రమాన్ని పరకాల ఎస్సై విఠల్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అన్నదానం దాతలు పిట్ట రవి ఇందిర దంపతులు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాలు ఐక్యతకు నిదర్శనమని పేర్కొన్నారు. వేడుకలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సూచించారు. అన్నదానం ఎంతోమంది ఆకలిని తీర్చు వస్తుందని ఇలాంటి కార్యక్రమాలు వినాయక చవితి వేడుకల్లో నిరంతరం కొనసాగడం మంచి కార్యక్రమం అని పేర్కొన్నారు .ఈ సందర్భంగా ఎస్సై విఠల్ ను నిర్వాహకులు శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో పిట్ట రవి, పిట్ట రఘు, పిట్ట దేవేందర్, పిట్ట కిషోర్, పిట్ట రమణ సునీల్, రాజు, వీరన్న వార్డు ప్రజలు , మహిళలు పాల్గొన్నారు.

# రాజన్న ఆశయాలను కొనసాగిస్తాం

**● చారిటబుల్ ట్రస్టు నిర్వాహకులు మాస్ రమేష్**



**చిట్యాల, సెప్టెంబర్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించి జయశంకర్ భూపాలపల్లి జిల్లలోనే ఉత్తమ గ్రామ పంచాయతీ గా అవార్డు తీసుకోని మృతి చెందిన చిట్యాల గ్రామ దివంగత , మాజీ సర్పంచ్ విలేకరి శ్రీ శే డాక్టర్ మాసు రాజయ్య 5వ వర్ధంతి కార్యక్రమం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి లో నిర్వహించారు. ఈ సందర్బంగా డాక్టర్ మాసు రాజయ్య చారిటబుల్ ట్రస్ట్ నిర్వహుకులు మాసు రమేష్ మాట్లాడుతూ చిట్యాల మండలం లో 25 సంవత్సరాల పాటు విలేకరిగా పనిచేసి అనంతరం చిట్యాల గ్రామ సర్పంచ్ గా గెలుపొంది అనతి కాలంలోనే చిట్యాల గ్రామాన్ని ఉత్తమ గ్రామ పంచాయతీ తీర్చిద్దిన మా నాన్న గారు మా నుండి దూరం అయిన కూడా వారు చేసిన సేవలు ఎల్లపుడు చిట్యాల గ్రామ ప్రజల మదిలో ఉంటాయని అని అన్నారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి లోని రోగులకు బెడ్లు పండ్లు పంపిణి చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమం లో.రాజన్న కుమారుడు రాకేష్, ఆసుపత్రి వైద్యులు డాక్టర్ వివేక్,స్టాఫ్ నర్సులు, రాజన్న అభిమానులు పుల్ల సతీష్ కుమార్, పవన్ కళ్యాణ్,గుండ శైలందర్, బన్నీ, బుచ్చన్న, అజ్జు,తదితరులు పాల్గొన్నారు

# పాశ్చాత్య సంస్కృతిని విడనాడాలి

**● సాంస్కృతిక ఉద్యమాల ద్వారానే మార్పు సాధ్యం**

**● ఐక్య ప్రజానాట్యమండలి (యూ పిఎన్ఏం) వరంగల్ ఉమ్మడి జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు - మైదంశెట్టి రమేష్,కన్నం వెంకన్న**



**నర్సంపేట, సెప్టెంబర్ 02,(పిసిడబ్ల్యూ న్యూస్):** పాశ్చాత్య విష సంస్కృతిని విడనాడాలని ఐక్య ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు మైదంశెట్టి రమేష్ ప్రధాన కార్యదర్శి కన్నం వెంకన్న నిర్మాణ బాధ్యులు వనం సుధాకర్ పిలుపునిచ్చారు .ఈరోజు వరంగల్ అండర్ బ్రిడ్జి లోని ఓంకార్ భవన్ లో చిర్ర రాజేష్ కన్నా అధ్యక్షతన జరిగిన ఐక్య ప్రజానాట్యమండలి ఉమ్మడి జిల్లా విస్తృత సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ రోజురోజుకు ప్రజా కళలు అంతరించిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు .వీడిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని అన్నారు .సమాజంలో జరుగుతున్న దౌర్జన్యాలపై యూ పీ ఎన్ ఎం ప్రజా కళాకారులు తమ ప్రతిభను ప్రదర్శించి అగ్ర భాగాన నిలవాలన్నారు .సాంస్కృతిక ఉద్యమాల ద్వారానే సమాజ మార్పు సంభవిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు .అనంతరం ఉమ్మడి జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరిగింది .అధ్యక్షులు గా కొత్తకొండ రాజమౌళి ,ప్రధాన కార్యదర్శిగా చిర్రా రాజేష్ కన్నా ,ఉపాధ్యక్షులుగా మంద రవి ,సహాయ కార్యదర్శిగా దాసారపు అనిల్ ,గూడ సురేష్ ,జగపతి ,కోశాధికారిగా హంసా రెడ్డి ,కమిటీ సభ్యులుగా నీల రవీందర్ అప్పదాసు అశోక్ గుర్రం రవి ,సుహాసిని , జను యుగేందర్ ,సునీల్ తదితరులు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు పెద్దారపు రమేష్ మాలోతు సాగర్ సుంచు జగదీశ్వర్ ముక్కెర రామస్వామి పాల్గొన్నారు.

# మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న పీసీసీ సభ్యులు పెండెం రామానంద్





**నర్సంపేట సెప్టెంబర్ 02, (పీసీడబ్ల్యూ న్యూస్):** గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నర్సంపేట పట్టణానికి చెందిన పలు వార్డుల్లో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా విచ్చేసి మహానదాన కార్యక్రమంలో పాల్గొని గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజలను నిర్వహించిన టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ .ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్లు మాదాసి రవి, పంబి వంశీకృష్ణ, గంధం నరేందర్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శులు మోటం రవి కుమార్, చిప్ప నాగ, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొంత రంజిత్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి బిట్ల మనోహర్, నర్సంపేట పట్టణ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మేడబోయిన కుమార్, చెన్నబోయిన సాయి శ్రావణ్ దాస్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కుంకుమ పూజ



**గంగాధర సెప్టెంబర్ 2(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని మధురానగర్ లో శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ మధురానగర్ వారి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈరోజు మహిళలందరూ కలిసి ఘనంగా కుంకుమ పూజ చేసి గణనాథుని కోలవడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించినారు.


# లయన్స్ క్లబ్ ఆఫ్ గంగాధర ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



**గంగాధర సెప్టెంబర్ 2(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో లయన్స్ క్లబ్ అఫ్ గంగాధర ఆధ్వర్యంలో లయన్ దూలం కళ్యాణ్ కుమార్ సహకారం తో ఆర్థిక సహాయం... గంగాధర మండలం గర్షకుర్తి గ్రామంలో ఇటీవల క్యాన్సర తో చికిత్స పొందుతు చనిపోయిన స్రవంతి కుటుంబానికి 2.03L రెండు లక్షలా మూడు వేయిల రూపాయల వరకు వారి ఇద్దరు ఆడపిల్లల పేరు మీద తలో ఒక లక్ష పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ డిపాజిట్ చేయడంతో పాటు క్లబ్ సభ్యులు తక్షిణ ఖర్చుల నిమిత్తం 7100/-రూపాయలు 50కిలో ల బియ్యం అందించడం జరిగింది లయన్ దూలం కళ్యాణ్ మాట్లాడుతూ ఇద్దరి పిల్లలలో ఒకరికి ఉచిత విద్యను కరీంనగర్ లోని శ్రీ శిశుమాందిర్ లో ఇప్పిస్తామని చెప్పారు...ఇట్టి కార్యక్రమం లో గంగాధర మండలం పోలీస్ కానిస్టేబులు మరియు లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ గుడి అనంతరెడ్డి,ప్రధాన కార్యదర్శి లయన్ గుండవేణి రాజు,లయన్ ఉడుత శ్రీనివాస్ లయన్ శ్రీరామ్ శ్రవణ్ మరియు గ్రామస్థులు కలిసి వారికీ అందించడం జరిగింది.

# పవన్ కళ్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు...

**హుజురాబాద్,సెప్టెంబర్02(పీసీడబ్ల్యూ న్యూస్):** జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు వెల్లువెత్తుతు న్నాయి. రాజకీయ, సినీ ప్రముఖులు ఆయనకు సోషల్ మీడియా వేదికగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా నాయకులు మరియు హుజురాబాద్ నియోజకవర్గం నాయకులు పల్లె మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో పెద్ద పాపయ్య పల్లె గ్రామ హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. పూజలు అనంతరం మహేష్ గౌడ్ మాట్లాడుతూ అడుగడుగునా సామాన్యుడి పక్షం.. అణువణువునా సామాజిక స్పృహ.. మాటల్లో పదును.. చేతల్లో చేవ.. జన సైన్యానికి ధైర్యం.మాటకి కట్టుబడే తత్వం.. రాజకీయాల్లో విలువలకు పట్టం.. స్పందించే హృదయం.. అన్నీ కలిస్తే పవనిజం అని నమ్మే అభిమానుల, కార్యకర్తల, ప్రజల దీవెనలతో మీరు నిండు నూరేళ్లు బాగుండాలి అని కోరారు. ఈ కార్యక్రమం లో నాయకులు అనిల్, అజయ్ ,శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# వ్యభిచార గృహాన్ని నడిపిస్తున్న వ్యక్తులు అరెస్టు

**హన్మకొండ సెప్టెంబర్ 02(పిసిడబ్ల్యు న్యూస్):** మంగళవారం సాయంత్రం హనుమకొండ, గోపాల్‌పూర్ విజయ గణపతి కాలనీలో ఒక ఇంట్లో కొంతమంది వ్యక్తులు వ్యభిచార గృహాన్ని నడుపుతున్నారని పక్క సమాచారం రాగ కె యు సి పోలీస్ స్టేషన్ ఎస్ ఐ పి.శ్రీకాంత్ వెంటనే పోలీస్ సిబ్బంది తో వెళ్లి ఆ ఇంటిని సోదా చేయగా అట్టి ఇంట్లో ఇద్దరు మగ వ్యక్తులు ఇద్దరు మహిళలు ఉండగా వారిని అదుపులోకి తీసుకొని విచారించిగా వ్యబిచార గృహాన్ని నడిపే దండ వెంకట్ రావు, తండ్రి అంజెనేయులు, వయస్సు: 50 సంవత్సరాలు, అనే వ్యక్తి మరియు తన భార్య దండు రజిత ఏ రాణి లు కలసి గత కొంత కాలం నుండి వ్యబిచార గృహాన్ని నడిపిస్తున్నట్లు విచారణ లో తెలిపినాడు. అలాగే మంగళవారం ఇద్దరు మహిళలను తన ఇంటికి పిలిపించిగా విటుడు బొడ్డు శ్రీనివాస్, తండ్రి: నరసయ్య ను ఇంటికి పిలిపించి ఒక్క మహిళ తో వ్యబిచారం చేపిస్తుండగా రైడ్ చేసి పట్టుకోనైనది. వీరి వద్ద నగదు మరియు సెల్ ఫోన్స్ సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్, ఇన్స్పెక్టర్ ఎస్ ఐ. రవి కుమార్ తెలిపారు.

# అంగరంగ వైభవంగా స్వాగతిద్దాం...!

**- భాధిత ప్రజానీకానికి భరోసా కలిగిద్దాం.**

**- బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి...**



**కరీంనగర్,సెప్టెంబర్2(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా పర్యటన కు మొదటిసారిగా విచ్చేస్తున్న తెలంగాణా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాంచందర్ ను కార్యకర్తలంతా కలిసి అంరంగ వైభవంగా స్వాగతిద్దామని కరీంనగర్ జిల్లా బీజేపీ అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్ర అధ్యక్షుని స్వాగత ఏర్పాట్ల సందర్బంగా మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరా చారి ఆధ్వర్యంలో మండల ముఖ్య నాయకులతో మంగళవారం కొత్తపల్లి లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన అనంతరం మొదటిసారిగా వస్తున్న సందర్బంగా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రతీ గ్రామానికి సంబంధించిన బూత్ అధ్యక్షులు, కార్యదర్శి, సోషల్ మీడియా ఇంచార్జి లతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్న క్రమంలో తప్పకుండా హాజరుకాగలరని పేర్కొన్నారు.బిఆర్ఎస్ పాలనలో పదేళ్లు, కాంగ్రెస్ పాలనలో దాదాపు రెండేళ్ళుగా అవస్థలు పడుతున్నటువంటి ప్రజానీకానికి బీజేపీ భరోసా ఉంటుందనే విధంగా కార్యకర్తలు గ్రామాల్లో కృషి చేయాలని తెలిపారు.త్వరలో నిర్వహించబోయే స్థానిక ఎన్నికల్లో గ్రామాల్లో బీజేపీ జెండా ను ఎగురవేసే విధంగా కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని సూచించారు.రాష్ట్ర అధ్యక్షుల పర్యటన లో ప్రజలను భాగస్వామ్యం చేయాలని కోరారు.కేంద్ర మంత్రి బండి సంజయ్ నేత్రుత్వంలో రేణికుంట టోల్ గెట్ దగ్గర అల్గునూర్ కూడలి వద్ద ఘనంగా స్వాగతించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నట్లు పేర్కొన్నారు.వాహనాలకు అంటించే స్టిక్కర్ లను విడుదల చేసారు.టోల్ గేట్ దగ్గర ఏర్పాట్ల వసతులను పరిశీలించారు. ఈ సమావేశం లో కార్యక్రమాల ఇంచార్జి గుజ్జ శ్రీనివాస్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి,మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేష్,పుప్పాల రఘు, కరివేద మహిపాల్ రెడ్డి, సొల్లు అజయ్ వర్మ, మాజీ ఎంపిటీసి ఎడ్ల జోగిరెడ్డి,మండల నాయకులు బూట్ల శ్రీనివాస్,గొట్టిముక్కల తిరుపతి రెడ్డి,గడ్డం అరుణ్,బోనాల మోహన్,కొయ్యడ శ్రీనివాస్,గడ్డం శ్రీనివాస్ రెడ్డి, వేల్పుల ఓదయ్య,రాజు యాదవ్, మధుకర్ రెడ్డి, మల్లారెడ్డి, ఈశ్వరాచారి,వెంకటేష్,లక్ష్మణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.





# మహమ్మద్ ప్రవక్త గౌరవం ముస్లింలకు ప్రాణం కంటే విలువైనది

**ఈనెల 19, 20, 21వ తేదీలలో సర్కస్ గ్రౌండ్లో ఎక్స్ పోకు తరలిరండి**

**జమాతే ఇస్లామి హింద్ జిల్లా అధ్యక్షుడు సోహైబ్ అహ్మద్ ఖాన్...**



**కరీంనగర్ టౌన్ సెప్టెంబర్ 02(పిసిడబ్ల్యూ న్యూస్):** మహమ్మద్ ప్రవక్త జీవితం యావత్తు మానవజాతికి అనుసరణీయమని, ప్రవక్త గౌరవం యావత్తు ముస్లిం లందరికీ ప్రాణం కంటే విలువైనదని, మహమ్మద్ ప్రవక్త సూచించిన బాటలో ప్రతి ఒక్కరు నడవాలని జమాతే ఇస్లామి హింద్ జిల్లా అధ్యక్షుడు సూహైబ్ అహ్మద్ ఖాన్ అన్నారు. మంగళవారం రబిఉల్ అవ్వల్ మాసం సందర్భంగా మహమ్మద్ ప్రవక్త జన్మదిన మాసోత్సవాల సందర్భంగా నగరంలోని ఎంఐఎం పార్టీ కార్యాలయం దారుస్సలాంలో ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అధ్యక్షతన జల్సా సిరతున్నబి ఆధ్యాత్మిక సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జమాతే ఇస్లామీ హింద్ జిల్లా అధ్యక్షుడు సోహైబ్ అహ్మద్ ఖాన్, మంకమ్మ తోట ఏరియా అధ్యక్షుడు మహమ్మద్ ఖైరుద్దీన్ లు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు ఆధ్యాత్మిక సదస్సును ఉద్దేశించి మాట్లాడుతూ వారసత్వంగా మహమ్మద్ ప్రవక్త జీవితాన్ని భవిష్యత్తు తరాలకు చెప్పాల్సిన బాధ్యత ప్రతి ముస్లింపై ఉన్నదని చెప్పారు. నేటి కంప్యూటర్, స్మార్ట్ ఫోన్ యుగంలో యువత, విద్యార్థులు పెడదారిన పట్టకుండా, చెడు వ్యసనాల బారిన పడకుండా మహమ్మద్ ప్రవక్త జీవిత సూత్రాలు చెప్పారని, వాటిని కుల, మతాలకు అతీతంగా తెలియజేయాల్సిన అవసరం ఖచ్చితంగా ఉందన్నారు. ఈ జన్మ దిన మాసరోత్సవాల సందర్భంగా కరీంనగర్ జిల్లాలో ఒక లక్ష మందిని కుల మతాలకతీతంగా కలిసి మహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్రను ఆయన జీవితంలో చేసినటువంటి మంచి కార్యక్రమాలను యావత్తు సమాజానికి తెలియపరచి వారిని చైతన్యవంతులుగా చేయడమే జమాతే ఇస్లామీ హింద్ ముఖ్య ఉద్దేశమని ఈ నేపథ్యంలో జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండలా కేంద్రాలలో, మేజర్ గ్రామపంచాయతీలలో, మున్సిపల్ ఏరియాలలో కలియతిరిగి మహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్రను యావత్తు మానవులందరికీ వివరిస్తామని చెప్పారు. ఎవరు అంగీకరించినా, అంగీకరించక పోయినా మహమ్మద్ ప్రవక్త కేవలం ముస్లింలకే ప్రవక్త కాదని, యావత్తు మానవులందరి కోసం ఏకేశ్వరుడైన అల్లాహ్ పంపించిన ప్రవక్త అని వివరించారు. సెప్టెంబర్ 19, 20, 21తేదీలలో నగరంలోని మహాత్మా జ్యోతిబాపూలే మైదానము సర్కస్ గ్రౌండ్లో మహమ్మద్ ప్రవక్త జన్మదిన మాస ఉత్సవాలకు సంబంధించి ఎక్స్ పో-2025ను నిర్వహిస్తున్నట్లు ఇందులో వివిధ స్టాళ్లను ఏర్పాటు చేసి ప్రవక్త జీవిత చరిత్ర కు సంబంధించిన పుస్తకాలను అందుబాటులో ఉంచుతామన్నారు. చివరి రోజు 21న సుమారు వేలాది మందితో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ ఆధ్యాత్మిక బహిరంగ సభకు జమాతే ఇస్లామీ హింద్ జాతీయ అధ్యక్షునితోపాటు, రాష్ట్ర అధ్యక్షుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులందరూ హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ఈఆధ్యాత్మిక సదస్సులో పిఆర్వో మహమ్మద్ రఫీ ఖిరాత్ కలాం చదువగా, దాదాపు 200మంది పైచిలుకు ఎంఐఎం నాయకులు, మాజీ కార్పొరేటర్లు హాజరై విజయవంతం చేశారు. సదస్సుకు హాజరై విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి గులాం అహ్మద్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, నగర కమిటీ నాయకులు బర్కత్ అలీ, అతిఫ్ ఆతిన, ఖమరొద్దీన్, ఇబ్రహీం, మాజీ కార్పొరేటర్లు అఖీల్ ఫిరోజ్, శర్ఫుద్దీన్, అలిబాబా, అజర్ దబీర్, మాజిద్ హుస్సేన్, ఆరిఫ్ అహ్మద్, నాయకులు అన్నేమల్ల సురేశ్, సాజిద్, వాజిద్ అలీఖాన్, ఖాజా మజారోద్దీన్, తాజుద్దీన్, అబ్దుల్లా అసిమ్, కాజమ్ అలీఖాన్, అన్వర్ ఖాన్, ఇస్మాయిల్, సాజిద్ మాజిద్, రజాక్, షాకిర్ నఫ్హి, అబ్దుల్లా ఖాన్,షకిలోద్దీన్, ఇలియాజ్ ఫైజాన్, షెహరాజ్, షారుఖ్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు...

**● జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి. ● నిమజ్జన ప్రాంతాల పరిశీలన.**

**● గణేష్ నిమజ్జన ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు**







**కరీంనగర్,సెప్టెంబర్2(పీసీడబ్ల్యూ న్యూస్):** మంగళవారం పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి గణేష్ నిమజ్జన ప్రాంతాలైన మానకొండూర్ చెరువు, కొత్తపల్లి చెరువు, చింతకుంట కెనాల్ పరిశీలించారు. నిమజ్జన ప్రాంతాల్లో చేస్తున్న ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 5న నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. నిమజ్జన ప్రాంతాల్లో భారీకేడ్లు ఏర్పాటు చేయాలని, తగిన సామర్థ్యంతో ఉన్న క్రేన్లు ఏర్పాటు చేయాలని అన్నారు. అవసరమైన మరమ్మతులు తక్షణం చేసేందుకు నిపుణులను అందుబాటులో ఉంచాలన్నారు. చెరువులో బోట్లను, ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని సూచించారు. నిమజ్జన ప్రాంతాల్లో శానిటేషన్, తగినంత హై మాస్ట్ లైటింగ్, మంచినీటి సౌకర్యం, ఏర్పాట్లు ఉండేలా చూడాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. నీటిపారుదల, విద్యుత్, అగ్నిమాపక, పోలీసు, మున్సిపల్ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నిమజ్జనానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు.పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ గణేష్ నిమర్జనం నేపథ్యంలో నగరంలో, నిమజ్జన ప్రాంతాల వద్ద భారీగా బందోబస్తు ఏర్పాటు చేస్తామని అన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా దారి మళ్లింపు, వన్ వే వంటి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జనం జరిగేలా అధికారులకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్, సిపి నిమజ్జన ప్రాంతాలను, చెరువు పరిసరాలను డ్రోన్ సాయంతో పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్, వివిధ శాఖల అధికారులు, గణేష్ ఉత్సవ సమితి నాయకులు రాధాకృష్ణారెడ్డి, రమేష్ విద్యాసాగర్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.




# కార్మిక భీమా దవాఖానలో రెగ్యులర్ డాక్టర్, మందులు ఏర్పాటు చేయాలని సీఐటీయూ డిమాండ్

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 02 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు నియోజకవర్గం,ఇస్నాపూర్ గ్రామంలో కార్మికులకు సరైన వైద్య సేవలు అందడం లేదంటూ సి ఐ టి యు ఆధ్వర్యంలో ఈఎస్ఐ ఇస్నాపూర్ డిస్పెన్సరీ వద్ద నిరసన చేపట్టారు.రెగ్యులర్ డాక్టర్ను నియమించడంతో పాటు, మందుల కొరతను వెంటనే పరిష్కరించాలని సి ఐ టి యు పటాన్‌చెరు ఏరియా కమిటీ డిమాండ్ చేసింది. డిమాండ్లను పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.ఇస్నాపూర్ ఈఎస్ఐ డిస్పెన్సరీ పరిధిలో పాశమైలారం ఇండస్ట్రియల్ ఏరియాలో దాదాపు 3,000 మంది కార్మికులు ఉన్నారు. రోజుకు 200 నుంచి 300 మంది ఔట్ పేషెంట్లు వస్తారు. అయితే,రెండు నెలల క్రితం ఇక్కడ ఉన్న రెగ్యులర్ డాక్టర్ లాంగ్ లీవ్‌లో వెళ్లడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం పటాన్‌చెరు నుంచి డిప్యుటేషన్‌పై వస్తున్న డాక్టర్ సరైన సమయానికి అందుబాటులో ఉండడం లేదని కార్మికులు ఆరోపిస్తున్నారు.డాక్టర్ అందుబాటులో లేకపోవడంతో పాటు, బిపి , షుగర్ వంటి సాధారణ మందులు కూడా డిస్పెన్సరీలో లేవని కార్మికులు తెలిపారు. మందుల కోసం బయట ప్రైవేట్ మెడికల్ షాపులను ఆశ్రయించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.కార్మికుల సంక్షేమం కోసం పని చేయాల్సిన ఈఎస్ఐ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సీఐటీయూ నాయకులు మండిపడ్డారు. ఈఎస్ఐ అనేది కార్మికుల కష్టార్జితం ద్వారా నడుస్తుందని, కార్మికుల జీతం నుంచి 0.75% మరియు కంపెనీ యాజమాన్యం నుంచి 3.25% మొత్తం 4% ఈఎస్ఐకి జమ అవుతున్నాయని సీఐటీయూ నాయకులు పేర్కొన్నారు. లక్షలాది కోట్ల రూపాయల నిధులు ఉన్నప్పటికీ సరైన వైద్య సేవలు ఎందుకు అందించడం లేదని ప్రశ్నించారు.ఈ నిరసనలో సీఐటీయూ కమిటీ సభ్యులు సంగారెడ్డి జిల్లా ఉప అధ్యక్షులు నాగేశ్వరరావు,అతిమెలి మానిక్ పాండురంగా రెడ్డి, పాల్గొన్నారు. వెంటనే స్పందించి రెగ్యులర్ డాక్టర్ను నియమించి, మందుల కొరతను తీర్చాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకపోతే ఈ ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్మికులు శాంత కుమార్,రాజు,పోచయ్య,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్‌లో శ్రీ సిద్ధి విఘ్నేశ్వర ఉత్సవ కమిటీ ప్రత్యేక ఆకర్షణ.. అద్దాల గణపతి



**వరంగల్. సెప్టెంబర్ 02(పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్, జే.పి.ఎన్. రోడ్ చౌరస్తా:గత 14 సంవత్సరాలుగా శ్రీ సిద్ధి విఘ్నేశ్వర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పర్యావరణానికి అనుకూలంగా మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్టిస్తూ వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రతి సంవత్సరం టెంకాయ గణపతి, ఎండు మిరపకాయల గణపతి, పూల గణపతి వంటి ప్రత్యేకతలతో విభిన్న రూపాలలో విగ్రహాలను ప్రతిష్టించడం సంప్రదాయంగా కొనసాగుతోంది. ఈ సంవత్సరం ప్రత్యేకంగా అద్దాలతో తయారుచేసిన గణపతి ప్రధాన ఆకర్షణగా నిలిచింది. వేడుకలలో భాగంగా ప్రతి సంవత్సరం లాగే అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది. గతంలో 1-2 క్వింటాళ్ల బియ్యం వండగా, ఈసారి కమిటీ సభ్యుల సహకారంతో సుమారు 5-6 క్వింటాళ్ల బియ్యంతో మహా అన్నదానం చేయడం విశేషం. సెప్టెంబర్ 5వ తేదీన చిన్న వడ్డపల్లిలో గణపతి నిమజ్జనం జరగనుంది. ఈ సందర్భంగా కమిటీ నాయకులు నాగ రామచందర్, నరేష్ కుమార్ మాట్లాడుతూ "ప్రతి సంవత్సరం లాగే ఈసారి కూడా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని వినాయక నవరాత్రి నిమజ్జనాన్ని విజయవంతం చేయాలని కోరుకుంటున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు" తెలిపారు. ఈ వేడుకల్లో కమిటీ సభ్యులు కుక్కడపూ దయాసాగర్,ఎనుములపల్లి రామచందర్,కటకం వంశీకృష్ణ,కటకం రామకృష్ణ,కటకం నవీన్,పుల్లూరు నరేష్ కుమార్,బెజ్జంకి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరిక

**● కండువా కప్పి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది**





**నర్సంపేట సెప్టెంబర్ 02 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరిన నాయకులకు, కార్యకర్తలకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం.స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీనీ ప్రజలు నిలదీయాలి. నియోజకవర్గ అభివృద్ధిని అడ్డుకుంటున్న గెలిచిన ఎమ్మెల్యే 20 నెలలుగా నల్లబెల్లి మండలంలోని ఒక్క కొత్త రోడ్డు పనులు ప్రారంభం కాలేదు.గెలిచిన శాసనసభ్యుడు నేను తెచ్చిన రోడ్లను రద్దు చేస్తున్నాడు. రైతులకు సరైన సమయంలో సరిపడా యురియా అందించడంలో విఫలమైన కాంగ్రెస్ పార్టీ రైతులకు బాకీ ఉన్న రైతు భరోసాను వెంటనే చెల్లించాలి, అసంపూర్తిగా చేసిన రుణమాఫీని తక్షణమే పూర్తి చేయాలి. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ,మాజీ ఎంపీపీలు, క్లస్టర్ బాధ్యులు ,మండల పార్టీ నాయకులు ,మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు ,గ్రామ పార్టీ అధ్యక్షులు, యూత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్ట్ పరిరక్షణ కోసం బీఆర్ఎస్ నాయకుల నిరసన గళం.

**● పటాన్‌చెరు నిరసనలో పాల్గొన్న మాదిరి ప్రిథ్వీరాజ్**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 02 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కాళేశ్వరం ప్రాజెక్టు రక్షణ కోసం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన జరిగింది. ఈ కార్యక్రమానికి పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి నేతృత్వం వహించగా, బీఆర్ఎస్ నాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాదిరి ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్ట్ తెలంగాణ ప్రజలక వరప్రదాయిని. దాన్ని సీబీఐకి అప్పగించడం కాంగ్రెస్ -బీజేపీ కుట్రలో భాగమని తీవ్ర విమర్శలు చేశారు. ఇది పీసీ గోష్ కమిషన్ రిపోర్ట్ కాదు,పీసీసీ కమిషన్ రిపోర్ట్ మాత్రమే అంటూ కాంగ్రెస్‌పై మండిపడ్డారు. ఈ నిరసనలో వెంకటేష్ గౌడ్, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, కొలన్ బాల్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య,రాములు గౌడ్,శ్రీధర్ చారి, కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని కాళేశ్వరం రక్షణ కోసం ధీటైన గళం వినిపించారు.



# పటాన్‌చెరులో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం

**● పాల్గొన్న ఐలాపూర్ మాణిక్ యాదవ్**




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 02 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు పట్టణంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చక్, పటాన్‌చెరు నియోజకవర్గంలో బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ధర్నాలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ద్రోహ రాజకీయాలను తీవ్రంగా ఖండిస్తూ నాయకులు మాట్లాడారు.తెలంగాణ ప్రజల కలల ప్రాజెక్టు అయిన కాళేశ్వరం, దేశంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుగా, లక్షలాది ఎకరాల భూమికి నీరందిస్తూ, రైతుల పంటలకు ప్రాణవాయువులా మారిందని తెలిపారు. అలాంటి ప్రాజెక్టును కాంగ్రెస్ పార్టీ సి.బి.ఐ విచారణకు అప్పగించడం, అసలు రైతు శ్రేయస్సు పట్ల ఉన్న ద్వేషానికి నిదర్శనమని పేర్కొన్నారు.తెలంగాణను వెనక్కి నెట్టడానికి కాంగ్రెస్ చేస్తున్న కుట్రలు విజయవంతం కావని,రాష్ట్ర ప్రజలు మళ్లీ మళ్లీ కేసీఆర్ పట్లనే నమ్మకం ఉంచారని వారు స్పష్టం చేశారు.రైతు బంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, దళిత బంధు, ఆసరా, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ వంటి పథకాలు కేసీఆర్ విజనరీ లీడర్ షిప్ ఫలితమని గుర్తు చేశారు. ఈ పథకాల వల్లే తెలంగాణ దేశంలో ఆదర్శ రాష్ట్రంగా నిలిచిందని, కాంగ్రెస్ పార్టీ మాత్రం ఇవన్నీ మూసివేయడానికి ప్రయత్నిస్తోందని ఆరోపించారు.తెలంగాణ కోసం అన్నీ అంకితం చేసి పనిచేస్తున్న కేసీఆర్ ని దెబ్బతీయాలన్నది కాంగ్రెస్ బీజేపీల లక్ష్యం మాత్రమేనని, ప్రజలు దీనిని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించరని వారు గట్టిగా హెచ్చరించారు.కాంగ్రెస్ కుట్రలతో భయపడకుండా, తెలంగాణ రైతు-ప్రజల కోసం కేసీఆర్ గారు ఎప్పటికీ పోరాటం చేస్తారని, ఆయనకు బలంగా అండగా నిలబడాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ ధర్నా కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, మెట్టు కుమార్ యాదవ్, బాల్ రెడ్డి, ఐలాపూర్ మాణిక్ యాదవ్, పృథ్వీరాజు, మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, అమీన్పూర్ మున్సిపల్ కౌన్సిలర్ గోపాల్,శ్రీశైలం, చెన్నా రెడ్డి, శ్యామ్, ప్రింటర్ యాదవ్,గోవర్ధన్ రెడ్డి, వెంకటేశం గౌడ్, మీరాజ్ ఖాన్,సురేందర్ గౌడ్,శివరాజు, కొత్తపల్లి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం వ్యవస్థను ఖతం చేసేందుకు కాంగ్రెస్ అవస్థ పడుతుంది

**● చింత ప్రభాకర్ ఎమ్మెల్యే సంగారెడ్డి.**






**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 02 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్ ఆధ్వర్యంలో తెలంగాణ వరప్రదాయాన్ని కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ అబద్ధపు ప్రచారానికి నిరసనగా సంగారెడ్డి కొత్త బస్టాండ్ వద్ద నల్ల కండువాలు ధరించి రాస్తా రోకో,నిరసన ధర్నా.కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రేవంత్ రెడ్డి డౌన్ డౌన్. ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం దొంగల రాజ్యం దోపిడి రాజ్యం అంటూ నినాదాలు చేశారు. పోలీసులు నిరసన తెలుపుతున్న బిఆర్ఎస్ శ్రేణులను, ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ని అదుపులోకి తీసుకున్నారు. ధర్నాను భగ్నం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ పైశాచిక ఆనందం పొందడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుంది. కేసీఆర్ దృష్టి మళ్లించాలని,కాంగ్రెస్ కుట్ర చేస్తుంది. తెలంగాణ నుంచి కేసీఆర్ దృష్టి మళ్లించడం రేవంత్ తరం కాదు అని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు లో కుంగ్గిన రెండు పిల్లర్ లను బాగు చేస్తే కేసీఆర్ కు పేరు వస్తుందని,తెలంగాణ సస్యశ్యామలం అవుతుందని కుట్రతో ప్రాజెక్టును బాగుచేయడం లేదు. గురు దక్షిణ చెల్లించుకోవడానికి కాళేశ్వరం మూత పడాలని,నీళ్లు అన్ని బానక చర్లకు వెళ్లాలని రేవంత్ కుట్ర చేస్తున్నాడు. ప్రపంచంలోనే అతిపెద్ద కాళేశ్వరం ప్రాజెక్టును చూసి ఓర్వలేక రేవంత్ రెడ్డి తప్పుడు ఆరోపణలు,తప్పుడు ప్రచారం చేస్తుందికాళేశ్వరం అనే వ్యవస్థను ఖతం చేసేందుకు కాంగ్రెస్ అవస్థ పడుతుంది అని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తితో ఉన్నారు. ఎవ్వరు సంతోషంగా లేరు అని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం పై తప్పుడు ప్రచారాలు మానుకొని పాలమీద దృష్టి పెట్టాలి. ఈ కార్యక్రమంలో డిసిసిబి వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, మాజీ CDC చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ TNGOS రాష్ట్ర అధ్యక్షుడు మామిళ్ళ రాజేందర్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి, సీనియర్ నాయకులు హకీమ్, డా.శ్రీహరి, మందుల వరలక్ష్మి, చింత సాయినాథ్, పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు, కార్యదర్శి నర్సింలు, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# కల్వకుంట్ల కవిత సస్పెన్షన్ సబబే...

**సమర్థించిన ఎమ్మెల్యే కొన్నింటి మాణిక్ రావు.**

**కెసిఆర్ నిర్ణయానికి కట్టుబడి ఉంటాం: ఎమ్మెల్యే మాణిక్ రావు**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 02 (పిసిడబ్ల్యూ న్యూస్):** పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్న కల్వకుంట కవిత మీని బీఆర్ఎస్ పార్టీ నుండి సస్పెన్షన్ చేస్తూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న నిర్ణయం పట్ల గౌరవ శాసనసభ్యులు కొనింటి మానిక్ రావు మద్దతు ప్రకటించారు.తెలంగాణ కోసం కేసీఆర్ గారు ఎన్నో ఆటు పోట్లు ఎదుర్కొన్నారని,తర్వాతి కాలంలో కూడా ఎన్ని ఇబ్బందులు ఎదురైనా తట్టుకుని నిలబడతారని ఆయన పేర్కొన్నారు.కేసీఆర్ ఏ నిర్ణయం తీసుకున్నా అది బీఆర్ఎస్ పార్టీకి,తెలంగాణ ప్రజలకు మేలు చేకూరే విధంగా ఉంటుందన్నారు.ఎంత మంది పార్టీకి ద్రోహం చేసినా తెలంగాణ ప్రజల గుండెల్లో గుడి కట్టుకున్న బి ఆర్ ఎస్ పార్టీకి డోఖా ఉండదని ఆయన తెలిపారు.పార్టీలో ఎవరు ఇబ్బందులకు గురిచేసినా వారి పై క్రమశిక్షణ చర్యల విషయంలో ఇహ,పర బేధాలుండవని కవిత విషయంలో కెసిఆర్ మరోసారి నిరూపించారన్నారు.

# వైఎస్సార్ మరణం తీరని లోటు - కాంగ్రెస్ నాయకులు...

**- ఘనంగా వైఎస్సార్ 16వ వర్ధంతి వేడుకలు.**





**హుజురాబాద్,సెప్టెంబర్02(పీసీడబ్ల్యూ న్యూస్):** దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని బోర్నపల్లిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, వైఎస్సార్ మరణం తెలుగు ప్రజలకు తీరని లోటని అన్నారు. ఆయన ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ వంటి పథకాల వల్ల పేద ప్రజలు, విద్యార్థులు ఎంతో లబ్ధి పొందారని గుర్తు చేశారు. ప్రస్తుతం తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా వైఎస్సార్ తరహాలోనే సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తోందని, రాబోయే 2028 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని వారు ధీమా వ్యక్తం చేశారు.సందమల్ల నరేష్, దుబాసిబాబు, బత్తిని రవిందర్ గౌడ్, సందమల్ల బాబు, కె.ఆర్ భిక్షపతి, జంగ అనిల్, రవి యాదవ్, ముక్క రవితేజ,గద్దల కార్తికేయ, వరుణ్, తిరుపతి, సాయి, చరణ్ పాల్గొన్నారు.

# విద్యుత్ సదుపాయం మెరుగు పరచిన సాయి చరణ్ గౌడ్




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 02 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు నియోజకవర్గం తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఈదులనాగులపల్లి గ్రామంలో కుమ్మరి కుంట చెరువులో విద్యుత్ సదుపాయం మెరుగుపరిచేందుకు తన సొంత నిధులతో విద్యుత్ దీపాలను ఏర్పాటు చేసిన యువనాయకుడు బాలగౌని సాయిచరణ్ గౌడ్.వినాయక నిమర్జనం సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం ద్వారా ప్రజల భద్రతపట్ల తన కర్తవ్యబద్ధతను మరోసారి చాటుకున్నారు.ప్రజల అవసరాల కోసం ఎల్లప్పుడూ ముందుంటూ, సమస్యల పరిష్కారంలో అగ్రగామిగా నిలుస్తున్న పటాన్ చెరువు నియోజకవర్గం యువ నాయకులు బాలగౌని సాయి చరణ్ గౌడ్.

# పద్మావతి స్వామి పిల్లుట్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో గణపతి వద్ద అన్నదానం.

**- ఫౌండేషన్ చైర్మన్.డా.పిలుట్ల స్వామి, అన్నదాత పిల్లుట్ల కృష్ణ**






**మెదక్ జిల్లా,సెప్టెంబర్02(పీసీడబ్ల్యూ న్యూస్):** మెదక్ జిల్లా శివంపేట మండలం పెద్ద గొట్టిముక్కల గ్రామంలో మంగళవారం రోజున పద్మావతి స్వామి పిల్లుట్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో గణపతి వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు,గణపతి పూజలో పద్మావతి స్వామి పిలుట్ల ఫౌండేషన్ సభ్యులు పిల్లుట్ల కృష్ణ మాట్లాడుతూ వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ మండల ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుభిక్షంగా ఉండాలని పాడిపంటలు పుష్కలంగా పండాలని ప్రజలందరూ బాగుండాలని కోరుకోవడం జరిగింది అన్నారు, ఈ కార్యక్రమంలో పద్మావతి స్వామి పిల్లుట్ల ఫౌండేషన్ సభ్యులు గ్రామ ప్రజలు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# యురియా కోసం భారీగా క్యూలో రైతు మహిళలు

● యూరియా దొరకడం లేదని రైతులు నిరాశ.





**కురవి సెప్టెంబర్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** యూరియా కోసం రైతులకు ప్రతిరోజు తిప్పలు తప్పడం లేదు.మంగళవారం కురవి మండల కేంద్రంలోని ఆంధ్ర బ్యాంకు కర్షిక సేవా సహకార సంఘం.లి యురియా కోసం వివిధ గ్రామాలకు చెందిన రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి క్యూలో నిలబడి అవస్థలు పడుతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై విమర్శలు వెల్లువెత్తాయి. రైతు మహిళలు క్యూ లైన్ లో తిండి కూడా లేకుండా ఒక్క బస్తా ఇచ్చిన సాలు రైతు మహిళలు పెద్ద సంఖ్యలో క్యూలో నిలబడి విసుకెత్తిపోతున్నారు. దీన్ని ఆసరాగా తీసుకొని అధికారులు టోకెన్ ఇవ్వడంలో తీసుకోవడంలో జాప్యం చేస్తూ రైతులను తిప్పించుకుంటున్నారు. వ్యవసాయ అధికారులు మాత్రం లారీ లోడ్ రాగానే రైతులకు టోకెన్లు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు.లారీలలో యూరియా రావడంతో బస్తా యూరియా కోసం రైతులు పడరాని పాట్లు పడుతున్నారు.ఇప్పటికైనా రైతులకు సరిపడే యూరియా అందించే విధంగా వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.ఉదయం పెద్ద సంఖ్యలో క్యూ కట్టారు.గత కొద్ది రోజులుగా యూరియా కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ తీసుకుని రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేశారు.ఉదయం 8 గంటలకే వచ్చామని,మధ్యాహ్నం 12 గంటలు కావస్తున్నా ఇంకా యూరియా దొరకడం లేదని రైతులు నిరాశగా చెప్పారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తం కావాలి

● కాళేశ్వరం అవినీతిపై సీబీఐ విచారణను స్వాగతిస్తున్న సిపిఐ

● యూరియా కొరతపై కేంద్రం ప్రభుత్వం లాలూచీ రాజకీయాలు మానుకొని నిర్ణీత కోటాను వెంటనే విడుదల చేయాలి

● ఆత్మ కమిటీ చైర్మన్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి



**కురవి సెప్టెంబర్ 2 (పీసిడబ్ల్యు న్యూస్):** స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలని ఆత్మ కమిటీ చైర్మన్ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. సిపిఐ కొరివి మండలం కార్యవర్గ సమావేశం పార్టీ కార్యాలయంలో తురక రమేష్ అధ్యక్షతన జరగగా ముఖ్య అతిథిగా పాల్గొన్న సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ ఈ నెల మూడో వారంలో వచ్చే అవకాశం ఉన్నందున పార్టీ శ్రేణులు తగురీతిలో సమాయత్తం కావలని కోరారు.కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన భారీ అవకతవకలపై విచారణ జరిపిన పిసి ఘోష్ నివేదిక బి ఆర్ ఎస్ అవినీతిని తేటతెల్లంతో చర్యలు తీసుకునే అవకాశం ఉన్నా మరింత పారదర్శకత కోసం సిబిఐ విచారణకు రాష్ట్ర ప్రభుత్వం కోరడం స్వాగతించవలసిన విషయమని అన్నారు. రైతులు యూరియా దొరకక తీవ్ర ఇబ్బందులు పడుతున్న క్రమంలో కేంద్రం ప్రభుత్వం రాష్ట్రాన్ని అభాసపాలు చేయాలని కుయుక్తుల్ని, లాలూచీ రాజకీయాలను మానుకొని ,రాష్ట్రానికి న్యాయంగా కేటాయించాల్సిన యూరియా వెంటనే విడుదల చేసి తెలంగాణ రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న బుడమ వెంకన్న దొంతు రామ్మూర్తి కన్నె వెంకన్న , రవి, బోల్లు వెంకన్న, కలగూర నాగరాజు, రేపకుల ఉపేందర్, యాలాద్రి తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి కరీంనగర్ జిల్లా టిఎమ్‌పిఎస్ నాయకులను తన కార్యాలయంలో కలిసిన నాయకులు





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 02 (పిసిడబ్ల్యూ న్యూస్):**సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు నియోజకవర్గం చిట్కుల్ క్యాంపు కార్యాలయంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని హుస్నాబాద్,చొప్పదండి,మానకొండూర్ నియోజకవర్గాల నుండి వచ్చిన టిఎంపీఎస్ నాయకులు నన్ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది, టీఎంపీఎస్ ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ లోని వివిధ నియోజకవర్గాలలో ఇటీవల విజయవంతంగా నిర్వహించిన పల్లె బాట కార్యక్రమాని గురించి నాయకులు నా దృష్టికి తీసుకురాగా వారిని అభినందించాను, అలాగే అతి తొందరలో కరీంనగర్ పట్టణంలో టీఎంపీఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న నిర్వహించబోతున్న ఆత్మీయ సమావేశం గురించి వారు నాతో చర్చించడం జరిగింది.ఈ సందర్భంగా వారికి నా సంపూర్ణ సహకారం ఉంటుంది అని తెలియజేశాను.

# చిట్యాల పోలీస్ స్టేషన్లో రిసెప్షన్ గదిని ప్రారంభించిన జిల్లా ఎస్పీ కిరణ్ కరే









**చిట్యాల సెప్టెంబర్ 2(పీసీడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల పోలీస్ స్టేషన్‌లో వార్షిక తనిఖీ జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, ఐపీఎస్ స్టేషన్ పరిసరాలను సమగ్రంగా పరిశీలించి, సిబ్బందిని వివిధ అంశాలపై మార్గనిర్దేశం చేశారు.తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ రికార్డులు – కేసుల రిజిస్టర్లు, ఎఫ్ఐఆర్ పుస్తకాలు, సీజ్ రికార్డులు, గస్తీ పుస్తకాలు, స్టేషన్ డైరీ మరియు ఇతర పత్రాలను సవివరంగా పరిశీలించారు. కేసుల దర్యాప్తు వేగంగా, పారదర్శకంగా జరగాలని ఎస్పీ సిబ్బందికి సూచించారు.తనిఖీ అనంతరం పోలీస్ స్టేషన్‌లో నిర్మించిన రిసెప్షన్ రూంను ప్రారంభించారు. ప్రజలు సులభంగా ఫిర్యాదులు నమోదు చేసుకునే విధంగా, స్నేహపూర్వక వాతావరణంలో సేవలు అందించేలా రిసెప్షన్ ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. అనంతరం స్టేషన్ ప్రాంగణంలో వనమహోత్సవం,కార్యక్రమం నిర్వహించి మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, మొక్కలను సంరక్షించడం కూడా బాధ్యతగా తీసుకోవాలని ఎస్పీ సూచించారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ.సంపత్ రావు,సీఐ. మల్లేష్ , ఎస్ఐ శ్రావణ్ కుమార్, సిబ్బంది, పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో విద్యకు అధిక ప్రాధాన్యత: ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు





**చిట్యాల సెప్టెంబర్ 2(పీసీడబ్ల్యూ న్యూస్):** భూపాలపల్లి నియోజకవర్గం చిట్యాల మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల, కళాశాల మరియు వసతి గృహాన్ని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు. ముఖ్యంగా పాఠశాల గ్రౌండ్లో వర్షపు నీరు నిలుస్తుందని విద్యార్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, అట్టి సమస్యలను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. విద్యార్థుల వసతి గృహంలో వేడినీళ్ల కొరకు గ్లీజర్, దోబీ ఘాట్ కావాలని అడగ్గా, వెంటనే ఎమ్మెల్యే సంబంధిత శాఖ ఏఈ జీవన్ కుమార్ కు ఫోన్ చేసి అట్టి పనులకు అవసరమైన ఎస్టిమేట్స్ తయారు చేయాలని కోరారు అనంతరం ఎమ్మెల్యే విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో అన్ని వసతి గృహాల్లో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు భోజనాన్ని అందించేందుకు కృషి చేస్తుందని తెలిపారు

# వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వినాయక మండపాలను సందర్శించిన గడీల శ్రీకాంత్ గౌడ్

APR లెక్చ్యూరీస్ రెసిడెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్న గడీల.

వినాయక మండపా ఆవరణలో సాంస్కృతిక నృత్యాలతో అలరించిన చిన్నారులకు జ్ఞాపికలను అందజేశారు









**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 02 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం కిష్టారెడ్డి పేట్ గ్రామ పరిధిలోని APR లెక్చ్యూరీస్ రెసిడెంట్స్ కమిటీ వారి ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన మండపాన్ని సందర్శించి గణనాథుని దర్శించుకున్న అనతరం సాంస్కృతిక నృత్యాలతో అలరించిన చిన్నారులకు జ్ఞాపికలను అందజేసిన పటాన్ చెరు మాజీ జెడ్పీటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్.ఈ కార్యక్రమంలో మహేశ్వర్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు రవీందర్ రెడ్డి,APR కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్‌లో ఘనంగా మెడికల్, నర్సింగ్ కాలేజీల ప్రారంభోత్సవం

● ముఖ్య అతిథులుగా పాల్గొన్న మంత్రులు






**మహబూబాబాద్, సెప్టెంబర్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :**పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజ్, నర్సింగ్ కాలేజ్ ప్రారంభోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున పలువురు ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ వేడుకలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా, రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీరాజ్, దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ లతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దామోదర్ రాజా నరసింహ మాట్లాడుతూ – మహబూబాబాద్ జిల్లాలో మెడికల్, నర్సింగ్ కాలేజీల స్థాపనతో వైద్యరంగంలో కొత్త అధ్యాయం ప్రారంభమైంది. స్థానిక విద్యార్థులు ఇక్కడే వైద్య విద్యను అభ్యసించే అవకాశం పొందుతారు. భవిష్యత్తులో ఈ జిల్లాలో ఆరోగ్య రంగం మరింత అభివృద్ధి చెందుతుంది అని అభిప్రాయపడ్డారు.యొక్క కార్యక్రమంలో స్థానిక ప్రజలు, విద్యార్థులు, వైద్య సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరై ఈ చారిత్రక ఘట్టానికి సాక్షులయ్యారు. ఈ ప్రారంభోత్సవం వల్ల మహబూబాబాద్ జిల్లా ఆరోగ్య సేవలకు కొత్త వెలుగు చేరిందని ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు..

# పలువురి మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు





**చిట్యాల సెప్టెంబర్ 2(పీసీడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండలంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పర్యటించారు. చల్లగరిగ గ్రామంలో కటిక మధుకు ఇటీవల జరిగిన ప్రమాదంలో కాలుకు గాయం కాగా, వారిని పరామర్శించారు. అదే గ్రామంలో ఇటీవల మేరుగు బావనబుషి, జాలిగపు సమ్మయ్య, ఓరుగంటి రవి, చిట్యాల మండల కేంద్రంలో బుర్ర రాజయ్య గౌడ్, పిట్టల ఆజయ్య మృతి చెందగా, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి వెళ్ళి పరామర్శించారు. చిట్యాలలో రాజయ్య గౌడ్ అంతిమయాత్రలో పాల్గొని పార్థీవ దేహానికి పూల మాల వేశారు. చిట్యాల ఆర్ బి న్యూస్ మండల రిపోర్టర్ రవితేజ, కాంగ్రెస్ సీనియర్ నేత ఆరేపల్లి మల్లయ్య గాయమై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వారిని కూడా పరామర్శించారు. అనంతరం నైన్ పాక గ్రామంలో ఇటీవల చనిపోయిన కట్టేకోల్ల లక్ష్మీ, గొడుగు అయిలుమల్లు, రాయరాకుల సమ్మక్క ల చిత్రపటాల వద్ద ఎమ్మెల్యే పూలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయా కుటుంబాలకు ఎమ్మెల్యే ధైర్యంగా చెప్పారు. ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని అధైర్యపడొద్దని ఎమ్మెల్యే సూచించారు.

# 5న జరిగే టీజేఎఫ్ నగర మహాసభలను జయప్రదం చేయండి

**నగర మహాసభలకు మంత్రి తుమ్మల రాక**

**జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలిరండి**

**టియుడబ్ల్యూజే టీజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ పిలుపు**






**ఖమ్మం సెప్టెంబర్ 2(పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** ఈనెల 5వ తేదీన జరిగే తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టి జె ఎఫ్) ఖమ్మం నగర మహాసభలను విజయవంతం చేయాలని, ఈ సభలకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని టి యు డబ్ల్యూ జే (టి జే ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు పిలుపునిచ్చారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఖమ్మం నగర కమిటీ, ప్రెస్ క్లబ్ కమిటీ, ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ జర్నలిస్టు ఫోరం ముందుండి పోరాడుతుందని, ప్రధానంగా ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారం కోసం దశల వారి ఆందోళనలకు సిద్ధం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అక్రిడేషన్ ల ప్రక్రియకు కాలయాపన చేయకుండా త్వరితగతిన అక్రిడేషన్లు ఇవ్వాలని, అదే విధంగా హెల్త్ కార్డులను అర్హులైన జర్నలిస్టులకు అందే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాల సాధన కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధమని, యూనియన్ పక్షాన చేపట్టే ఆందోళనలో ప్రతి జర్నలిస్టు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈనెల 5 న ఐఎంఏ హాల్లో జరిగే యూనియన్ నగర మహాసభలను విజయవంతం చేయాలని ఈ కార్యక్రమానికి జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. ఈ మహాసభలకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని కావున ఈ సభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జె (టి జె ఎఫ్) ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు వెలుగు ప్రశాంత్ రెడ్డి, మందుల ఉపేందర్, వనం నాగయ్య, సీనియర్ జర్నలిస్ట్ రామిశెట్టి విజేత, మందటి రమణ,చక్రవర్తి, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కార్యదర్శి కొర కొప్పుల రాంబాబు, నగర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు యల మందల జగదీష్, కార్యదర్శి కర్రిషా అశోక్, నాయకులు సంతోష్, పి.పానకాల రావు, మీడియా ఇంచార్జ్ తిరుపతిరావు, అప్పారావు, ఇసాంపల్లి వెంకటేశ్వర్లు, మోహన్, వెంకటకృష్ణ, గోవింద్, పులి శ్రీను, నల్లమోతు శ్రీనివాస్ , వెంకటరెడ్డి , ప్రభాకర్ రెడ్డి,రోజా, పెంటి వెంకటేశ్వర్లు, కుమార్, ఉపేందర్, ఎస్ డి యాదగిరి, శ్రీధర్, నున్న నాగేశ్వరరావు, రాయల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## అష్టకష్టాలు పడుతున్న 104 ఉద్యోగులు

**5 నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి**

**ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ (ఏఐటీయూసీ అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా**



**హన్మకొండ సెప్టెంబర్ 02(పిసిడబ్ల్యు న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో పని చేస్తున్న 104 ఉద్యోగులకు ఐదు నెలలు గడుస్తున్న జీతాలు లేవు. 104 ఉద్యోగులు అష్టకష్టాలు పడుతున్నారని జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్టు అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ (ఏఐటియుసి అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా ఆవేదన వ్యక్తం చేశారు. 2025 ఏప్రిల్, మే, జూన్, జూలై, ఆగస్టు నెలల వేతనాలు పెండింగ్లో ఉన్నాయని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కాంట్రాక్టు విధానం లో నియామకమైన అన్ని క్యాడర్స్ ఉద్యోగులకు వేతనాలు చెల్లించాలని కోరారు. లేని పక్షంలో రానున్న 20 రోజుల్లో 104 ఉద్యోగులు అన్ని క్యాడర్స్ ఉద్యోగులతో కలిసి హైదరాబాద్ ధర్నాకు పిలుపునిస్తామని హెచ్చరించారు.

# డా వైఎస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి

**• చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించిన అశోకనగర్ కాంగ్రెస్ గ్రామ పార్టీ నాయకులు**



**నర్సంపేట సెప్టెంబర్02,(పీసీడబ్ల్యూ న్యూస్):** జనహృదయనేత పేద ప్రజల పెన్నిధి దివంగత ముఖ్యమంత్రి వర్యులు డా, వైఎస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా అశోకనగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఆయన పాలన రామరాజ్యం తలపించెనని పేదల కోసం చివరి శ్వాస వరకు పరితపించిన నాయకుడు డా వైఎస్ రాజశేఖరరెడ్డి అని సంక్షేమమే ప్రధాన ఎజెండా గా కార్యకర్తలే సైనికులుగా కాంగ్రెస్ పార్టీయే ప్రాణంగా పని చేసిన గొప్ప నాయకుడు వైఎస్ గారు సంక్షేమ పథకాల రారాజు అలుపెరుగని పథకాల నిర్మాత ప్రజా సంక్షేమమే శ్వాసగా పాలన సాగించారని ముచ్చటైన పంచెకట్టుతో నిలువెత్తు తెలుగుదనంతో ఎన్నటికీ మరుపురాని నాయకుడు ఆ మహానేత వైయస్ఆర్ ప్రజల గుండెల్లో కొలువైనరాని చెదిరిపోని చిరునవ్వు ఆయన సొంతమని పరిపాలనలో ఆయనది ఒక నవశకం ఒక ప్రయాణం మిగిల్చింది మాకు తీరని శోకంమని ఉమ్మడి రాష్ట్రంలో మేటి నాయకుడు ప్రజాబంధావుడు మరుపురాని మహానేత డా,వైఎస్ రాజశేఖరరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ సభ్యులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గట్టి సారంగపని ముస్కు మోహన్ రెడ్డి ఇరుకు ప్రభాకర్ రావు సొసైటీ డైరెక్టర్ జాడి ఆచూతు మాజి వార్డ్ నెంబర్ పొనుగోటి ప్రవీణ్ రావు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుగులోత్ జగన్ కార్యదర్శి ఈసం నరసయ్య యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కుస మునందర్ సీనియర్ నాయకులు ఇరుపా వీరాస్వామి యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దొడ్ల మురళి ఇరుప లక్ష్మణ్ వజ్జ శ్రావణ్ బుడగ కొమురయ్య గోనె రాజిరెడ్డి జాడి కిరణ్ జిల్లోజు వెంకన్న ప్రవీణ్ వాడపల్లి రాజు ముసుకు రంజిత్ కడుకూరి రాజు కోడిపల్లి మాధవరావు దుస్స కుమార్ రాయపురం సురేష్ మహిళా నాయకులు, కాంగ్రెస్ నాయకులు యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## 500 కోట్లతో కింది బజార్ మహబూబ్ సాగర్

# చెఱువు సుందరీకరణ



**సీఎం రేవంత్ రెడ్డితో త్వరలో శంఖుస్థాపన.**

**కలెక్టర్ ఛాంబర్ లో కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ లతో కలిసి సమీక్ష.**

**టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, జగ్గారెడ్డి.**

**వచ్చే వినాయక చవితి , బతుకమ్మ పండుగ ల లోపు పనులు పూర్తి చేయాలని నిర్ణయం**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 02 (పిసిడబ్ల్యూ న్యూస్):** హెచ్ ఎమ్ డి ఎ, మున్సిపల్, ఇరిగేషన్, ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులతో కలెక్టరేట్ లో టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, జగ్గారెడ్డి,కలెక్టర్ ప్రావిణ్య,అడిషనల్ కలెక్టర్ ఆధ్వర్యంలో రివ్యూ సమావేశం నిర్వహించారు. కింది బజార్లోని మహబూబ్ సాగర్ సుందరీకరికరణకు చేపట్టబోయే పనులకు సంబంధించి వీడియోను, పి పి టి ని ప్రదర్శించిన హెచ్ ఎమ్ డి ఎ అధికారులు500 కోట్ల రూపాయలతో మహబూబ్ సాగర్ చెరువును అభివృద్ధి చేసేందుకు ప్రాజెక్ట్ రూపకల్పన చేసినట్లు కలెక్టర్ కు వివరించిన హెచ్ ఎమ్ డి ఎ అధికారులు. మహబూబ్ సాగర్ చెరువు మధ్యలో భారీ శివుడి విగ్రహం ఏర్పాటు చేయాలని ప్రతిపాదన. బయట నుండి వచ్చే డ్రైనేజీ వాటర్ నేరుగా మహబూబ్ సాగర్ చెరువులో కలవకుండా ఏర్పాట్లు చేయాలనే యోచన చేసినట్లు సమాచారం. రానున్న ఇరవై ఐదు సంవత్సరాలకు సరిపోయేలా 23.5 ఎమ్ ఎల్ డి ట్రీట్ మెంట్ ప్లాంట్ ఏర్పాటు చేసేలా డిజైన్ ను సిద్ధం చేసినట్లు కలెక్టర్ కు వివరించిన అధికారులు. భవిష్యత్తు అవసరాలకు తగ్గట్టుగా ట్రీట్ మెంట్ ప్లాంట్ సామర్థ్యాన్ని పెంచుకునేలా ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులకు కలెక్టర్ కు సూచన చేసినట్లు చెప్పారు. మహబూబ్ సాగర్ చెరువు నీటి నాణ్యత పెంచేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. మహబూబ్ సాగర్ చెరువును టూరిజం,రిక్రియేషన్ సెంటర్ గా మార్చేలా ప్రాజెక్ట్ కు రూప కల్పన చేశారు. ప్రాజెక్ట్ రెండో దశలో 65 కోట్ల తో డీషిల్టింగ్ చేసేలా ప్రణాళిక ఉందని వివరించిన హెచ్ ఎమ్ డి ఎ అధికారులు. చెరువు మధ్యలో ఉన్న సోమేశ్వర ఆలయం అభివృద్ధి చేస్తామని చెప్పారు. మహబూబ్ సాగర్ చెరువు కట్ట వెడల్పు, సైకిల్ ట్రాక్,రెండు లేన్ల బీటీ రోడ్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. 20 కోట్లతో శివుడి విగ్రహం,విగ్రహం వరకు కేబుల్ బ్రిడ్జి ఏర్పాటు చేసే ప్రతిపాదన పెట్టామని అన్నారు. వాచ్ టవర్ ఏర్పాటు9 కోట్ల తో సంగమేశ్వర ఆలయ అభివృద్ధిప్రాజెక్ట్ రెండవ దశ లో ఐలాండ్ లు,వాటర్ థీమ్ పార్క్,బోటింగ్ డెక్ ఏర్పాటు,9 కోట్ల తో బతుకమ్మ ఘాట్,చిల్డ్రన్ ప్లే ఏరియా ఏర్పాటుకు ప్రాజెక్ట్ లో రూపకల్పన. ఫిజికల్ హ్యాండీ క్యాపడ్, వృద్ధుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించిన కలెక్టర్. మహబూబ్ సాగర్ అభివృద్ధి కోసం ల్యాండ్ అక్విజేషన్ కోసం రైతుల నుండి భూమి నీ తీసుకునే సమయం లో ప్రైవేట్ మార్కెట్ రేట్ ను పరిగణలోకి తీసుకొని ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆర్డీవో ను కోరిన జగ్గారెడ్డి. అనంతరం కలెక్టర్, అడిషనల్ కలెక్టర్,సంబంధిత శాఖల అధికారులతో కలిసి మహబూబ్ సాగర్ ను పరిశీలించిన జగ్గారెడ్డి. కట్ట మీద తిరుగుతూ కలెక్టర్ కు గతం లో తాను చేసిన పనులను వివరించిన జగ్గారెడ్డి. నిధులు లేకుంటే తన స్వంత డబ్బులు యాభై లక్షల రూపాయల తో మున్సిపల్ డ్రైనేజీ వాటర్ కలవకుండా, సోమేశ్వర ఆలయం చేరుకునేలా రోడ్ నిర్మాణం చేపట్టినట్లు కలెక్టర్ కు వివరించిన జగ్గారెడ్డి.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలను అందించాలి

**ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన రికార్డుల నిర్వహణ పారదర్శకంగా ఉండాలి**

**వడ్డేపల్లిలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్**







**హన్మకొండ సెప్టెంబర్ 02(పిసిడబ్ల్యు న్యూస్):** వైద్య సేవల నిమిత్తం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలను అందించాలని హన్మకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ వడ్డేపల్లి లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలలో భాగంగా ఓపి, గర్భిణీలు, బాలింతలకు సంబంధించిన రికార్డులను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. సరిపోల్చి చూసిన అనంతరం రికార్డులలో సమగ్ర వివరాలు నమోదు చేయక పోవడంపై సిబ్బందిని కలెక్టర్ మందలించారు. ఆరోగ్య కేంద్రంలోని పలు విభాగాలను సందర్శించి వాటి వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్ టెక్నీషియన్ అందు బాటులో లేకపోవడంపై కలెక్టర్ ఆరా తీయగా తెలంగాణ డయాగ్నస్టిక్ సెంటర్ కు ల్యాబ్ టెక్నీషియన్ డిప్యూటేషన్ పై పంపించినట్లు వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య కలెక్టర్ కు తెలియజేశారు. పేషెంట్స్ కు వైద్య పరీక్షలను ఎలా నిర్వహిస్తున్నారని కలెక్టర్ అడగగా వారంలో రెండు రోజుల పాటు (సోమ, శుక్రవారాలు) స్టాఫ్ నర్స్ ద్వారా రక్త నమూనాలను సేకరించి వాటిని తెలంగాణ డయాగ్నస్టిక్ సెంటర్ కు పంపిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వివరణ ఇచ్చారు. వడ్డేపల్లి లో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి నిర్మిస్తున్న శాశ్వత భవన నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. నిర్మాణ పనులు పూర్తి చేయడానికి ఇంకెంత సమయం పడు తుందని కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా హన్మకొండ తహసీల్దార్ రవీందర్ రెడ్డి, వడ్డేపల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మాలిక, ఇతర వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# హసన్ పర్తి మండలంలో ప్రధానోపాధ్యాయులకు ఒకరోజు శిక్షణ

**మండలంలోని ప్రతి పాఠశాల “స్వచ్ఛ ఎవం హరిత పాఠశాల రేటింగ్” కు అప్లై చేసుకోవాలి**

**అన్ని పాఠశాలల నుండి ఇన్స్పైర్ నామినేషన్లు రిజిస్టర్ చేయాలి**

**గుణాత్మక విద్య అందించుటలో మండలం ముందు ఉండాలి**

**హసన్ పర్తి మండల విద్యాశాఖ అధికారి ఏ. శ్రీనివాస్**

**స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ప్రధానోపాధ్యాయులకు జరిగిన శిక్షణ**



**హన్మకొండ సెప్టెంబర్ 02(పిసిడబ్ల్యు న్యూస్):** హసన్ పర్తి మండల పరిషత్ కార్యాలయంలో మండల విద్యాశాఖ అధికారి ఏ. శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపా ధ్యాయులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్య క్రమంలో స్వచ్ఛ విద్యాల య, హరిత విద్యాలయ రేటింగ్స్కు అన్ని పాఠశాల లు తప్పని సరిగా అప్లై చేయాలని ఆయన సూచించారు. ఎంపికైన పాఠశాలలకు కేంద్ర ప్రభుత్వం సమగ్ర శిక్ష ద్వారా ఒక లక్ష రూపాయల బహుమతి అందజేస్తుందని తెలిపారు. అదేవిధంగా, ప్రతి పాఠశాల నుండి కనీసం ఐదుగురు విద్యార్థు ల ఇన్స్పైర్ నామినేషన్లు తప్పని సరిగా రిజిస్టర్ చేయాలని సూచించారు. విద్యార్థులకు గుణాత్మక విద్య అందించేందుకు లెర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాం మరియు ఫౌండేషన ల్ లిటరసీ, న్యూమరసి కార్య క్రమాలను పకడ్బందీ గా అమలు చేయాలని సూచించారు. ఈ శిక్షణలో రిసోర్స్ పర్సన్లుగా ఎల్లాపూ ర్ ప్రధానో పాధ్యాయులు పుల్ల సంపత్, ఎంవిపిఎస్ కోమటిపల్లి ఉపాధ్యాయు లు నరేష్ స్వామి వ్యవహ రించారు. ఇన్స్పైర్ మండల కో..ఆర్డినేటర్ పసియుద్దీన్ ఇన్స్పైర్ నామినేషన్ల రిజిస్ట్రేషన్ పై మార్గదర్శకా లు ఇచ్చారు. కార్యక్రమంలో ప్రత్యేకంగా, మండలం లోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమి కోన్నత, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు ఐడెంటి టీ కార్డులు అందజేశారు. ఈ ఐడీ కార్డులు హసన్పర్తి మండల ప్రాథమిక పాఠశాల మాజీ ప్రధానోపాధ్యాయు లు చాడ సుదర్శన్ రెడ్డి ఆర్థిక సహాయంతో అందజేయబడ్డాయి. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయు లు రమాదేవి, సంపత్, రవికుమార్, రవీందర్ తో పాటు ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిఆర్పిలు పాల్గొన్నారు.



# దేవన్న పేట ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాదం





**హన్మకొండ సెప్టెంబర్ 02(పిసిడబ్ల్యు న్యూస్):** హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలంలోని దేవన్న పేట ఆదర్శ యూత్ ఆధ్వర్యం లో గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం సాయంత్రం మహా అన్న ప్రసాదం కార్యక్రమం జరిగింది. దీనిలో భాగంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించి గణేషున్ని ఘనంగా కొనియాడారు. ఈ సందర్భంగా పోలేపల్లి రాజు (మైకేల్) మాట్లాడుతూ మా రజక కాలనీలో 1994 నుండి గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా జరుపుతున్నాం. రజక ఆరాధ్య దైవమైన శ్రీ మడేలేశ్వరయ్య దయతో మరియు ఈ గణేషుని దీవెనలు మా రజక కాలనీ, మా కుటుంబాలు సుఖ శాంతులతో ఉండాలని కోరారు. విగ్రహ దాతలు పోలేపల్లి రాజు – తిరుమల, అన్నప్రసాద దాతలు కొలిపాక బిక్షపతి – సృజన, శ్రీపతి రమాదేవి రవీందర్ లు కాగా కమిటీ సభ్యులు పోలేపల్లి సదానందం, సాంబయ్య, సాంబయ్య గౌరయ్య, చంద్రశేఖర్, ప్రవీణ్, నరేష్, కుమారస్వామి, రాకేష్, అనిల్, సునీల్, రమేష్, రాజు, రాంబాబు, రాపర్తి, రాజు, పొలాస గణేష్, పోలపల్లి చింటూ, లక్ష్మణ్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని ఎంపిడిఓకి వినతి

**యాదాద్రి సెప్టెంబర్ 02(పిసిడబ్ల్యు న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో మంగళవారం రోజున తమ సమస్యలు పరిష్కరించాలని గ్రామ పంచాయతీ మల్టీపర్పస్ వర్కర్స్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన అనంతరం ఎంపిడిఓ జే రాములు నాయక్ కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ తమ సమస్యలపైన ఇచ్చిన వినతిపత్రాన్ని పై అధికారులకు తెలియజేస్తాననీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని గ్రామ పంచాయతీల మల్టీపర్పస్ వర్కర్స్ పాల్గొన్నారు.

## ఆర్టీసీ అక్రమ కేసులు ఎత్తివేయాలి

**సిపిఐ పార్టీ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారథి రెడ్డి డిమాండ్**



**మహబూబాబాద్ సెప్టెంబర్ 02(పిసిడబ్ల్యు న్యూస్):** మహబూబాబాద్ జిల్లా కోర్టులో ఆర్టీసీ ఉద్యమంలో పాల్గొన్న సిపిఐ పార్టీ నాయకులు, కార్యకర్తలపైన పెట్టిన ఆర్టీసీ అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం కోర్టుకు హాజరైనారు.సిపిఐ పార్టీ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారథి రెడ్డి మాట్లాడుతూ నాటి బి ఆర్ ఎస్ ప్రభుత్వ హాయంలో ఆర్టీసీ కార్మికుల సమ్మెకు మద్దతుగా పాల్గొని అనేక ఉద్యమాల్లో పోరాటాల్లో పాల్గొన్న సిపిఐ పార్టీ నాయకులు, కార్యకర్తల పైన నాటి ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టిన సందర్భంలో మంగళవారం మహబూబాబాద్ జిల్లా కోర్టులో హాజరైనారు. ప్రస్తుత ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి సిపిఐ పార్టీ నాయకుల పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. నాయకులు చింతకుంట్ల వెంకన్న, రేషపల్లి నవీన్, మామిండ్ల సాంబలక్ష్మి, నర్రా శ్రావణ్, ఎండి ఫాతిమా, వెలుగుశ్రావణ్ ,కూరాకులపాల్ ,మందశంకర్ ,ఎర్రోజుపద్మ ,ఎండి. షంషీర్, వినోద, తండ మాధవి హలీమా, రమా, నూకల ఐలయ్య,బాలాజీ, సత్యం, జీలకర్ర పవన్ మోతే సాయి కందుకూరు లక్ష్మీనరస్సు, రామ్ నర్సు, లాలు తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్‌లో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



**కాళేశ్వరంపై సిబిఐ విచారణకు సిఫారసు చేయడం సిగ్గుచేటు**

**ఘోష్ నివేదికను పక్కనపెట్టి సిబిఐ కి అప్పగించడంలో ఆంతర్యం ఏమిటి?**

**కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ మండిపాటు**

**షాద్ నగర్ చౌరస్తాలో బీఆర్ఎస్ శ్రేణుల నిరసన**



**షాద్ నగర్, సెప్టెంబర్ 02(పిసిడబ్ల్యు న్యూస్):** తెలంగాణ బీడు భూములకు సాగునీళ్ళు కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం సిబిఐ విచారణకు సిఫారసు చేయడం సిగ్గుచేటని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై సిబిఐ కేసు వేయడాన్ని నిరసిస్తూ మంగళవారం షాద్ నగర్ చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి నిరసనలు తెలిపిన అనంతరం మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం వేసిన ఘోష్ కమిటీ నివేదికను పక్కనపెట్టి, కేవలం కేసీఆర్ ను బదునాం చేయాలనే ఉద్దేశంతో, దిక్కుమాలిన, కుట్రపూరిత రాజకీయాలకు కాంగ్రెస్ ప్రభుత్వం తెరలేపిందని మండిపడ్డారు. ఉమ్మడి రాష్ట్రంలో అన్ని రంగాలలో వెనుకబడిపోయిన తెలంగాణ ప్రాంతం కేసీఆర్ పాలనలోనే ప్రగతి వైపు నడిచిందని చెప్పారు. పల్లె ప్రజలకు తాగునీలు ఇవ్వడం తప్పా? బీడు భూములకు సాగునీలనివ్వడం నేరమా? రైతులకు రైతుబంధు, రైతు బీమా వంటి పథకాలను అందించడం మోసమా ? అని ప్రశ్నించారు. దేశంలోని ఎక్కడలేని విధంగా రైతు సంక్షేమం కోసం, రైతు బాగు కోసం నిరంతరం శ్రమించి కాళేశ్వరం, పాలమూరు ఎత్తిపోతల వంటి సాగునీటి ప్రాజెక్టులను నిర్మించిన గొప్ప నేత, తెలంగాణ అపర భగీరథుడు కెసిఆర్ అనే విషయం తెలంగాణ ప్రజలందరికీ తెలుసని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వేసిన కమిటీని కాదని, రాజకీయ సిబిఐకి అప్పగించడం దేనికి నిదర్శనమో తెలంగాణ ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి చేయించిన కమిటీ పైనే వాళ్లకు నమ్మకం లేదని, నివేదికలో ఎలాంటి అక్రమాలు జరగలేదని విషయం తేలిపోవడంతో ఏం చేయాలో తోచక సిబిఐ కి అప్పగించారని, ఈ తరహా చర్యలు తెలంగాణ రైతంగాన్ని అవమానపరచడమేనని అభిప్రాయపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ నేతలకు కనీస అవగాహన లేదని, బ్యారేజీలు, కాలువలు, ఆయకట్టు, రిజర్వాయర్లు, తూములు, ఎత్తిపోత, టీఎంసీలు, క్యూసెక్కులు, వరద జలాలు, నిఖర జలాలు, మిగులు జలాలు, నదులపై తెలంగాణ హక్కు వంటి అంశాల పైన కాంగ్రెస్ నేతలకు కనీస జ్ఞానం లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి కుట్రపూరిత రాజకీయ తత్వంలను తెలంగాణ ప్రజలు గ్రహిస్తున్నారని, సరైన సమయంలో సరైన సమాధానం చెబుతారని హెచ్చరించారు. నెల రోజుల నుంచి తెలంగాణ రైతులు ఎరువుల కోసం హరిగోస పడుతున్న కనీస చర్యలు తీసుకోవడంలో శ్రద్ధ చూపని రేవంత్ రెడ్డి రైతుల సంక్షేమం కోసం ఆలోచన చేస్తారా? అనే విషయాన్ని తెలంగాణ ప్రజలు గ్రహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, రవీందర్ యాదవ్, మాజీ సహకార యూనియన్ చైర్మన్ రాజవరప్రసాద్, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, మాజీ మార్కెట్ చైర్మన్ మన్నె కవిత నారాయణ, రాజ్యలక్ష్మి, నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు, మాజీ జడ్పీటీసీలు, పీఎసీఎస్ చైర్మన్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలకు ఆద్యుడు డాక్టర్ వైయస్సార్

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.**

**షాద్ నగర్‌లో వైయస్సార్ కు ఘన నివాళులు.**


**కాంగ్రెస్ నేత ఇబ్రహీం ఆధ్వర్యంలో వైయస్సార్ విగ్రహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు**



**షాద్ నగర్, సెప్టెంబర్ 02(పిసిడబ్ల్యు న్యూస్):** సంక్షేమ పథకాల కు ఆద్యుడిగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి, ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని, ప్రజాసేవకు అంకితమైన వైఎస్ఆర్ స్ఫూర్తి కి వందనమని షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. మంగళవారం దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్సార్ 16వ వర్ధంతి పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండీ ఇబ్రహీం, పట్టణ అధ్యక్షులు చెన్నయ్య ఆధ్వర్యంలో పట్టణ ముఖ్య కూడలిలోని వైఎస్ఆర్ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరై వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ... వైస్సార్ అందించిన సేవలు నేటికీ ప్రజల స్మృతిలో నిలిచి ఉన్నాయి. ముఖ్యంగా రైతులకు, పేదలకు, విద్యార్థులకు ఆయన అందించిన సేవలు అమోఘమని అన్నారు.?వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయగానే రైతులకు ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రారంభించారని, ఇది ఆనాటి రైతాంగానికి ఎంతో ఉపశమనం కలిగించిందన్నారు. అంతేకాకుండా, వ్యవసాయ రుణాలను మాఫీ చేసి, లక్షలాది మంది రైతులపై ఉన్న ఆర్థిక భారాన్ని తగ్గించారన్నారు. ?పేదల ఆరోగ్యం కోసం రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి ఈ పథకం ద్వారా, పేదలు కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉచితంగా చికిత్స పొందే అవకాశం లభించిందన్నారు. ఇది ఎందరో నిరుపేద కుటుంబాలకు ప్రాణదాతగా నిలిచిందని ఆయన కొనియాడారు. ?ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం ద్వారా పేద విద్యార్థులు ఇంజనీరింగ్, మెడికల్ లాంటి ఉన్నత విద్యను అభ్యసించే అవకాశం కల్పించి వేలాది మంది విద్యార్థులు తమ కలలను సాకారం చేసుకునే విధంగా వైస్సార్ కృషి చేశారన్నారు. ఇందిరమ్మ పథకం కింద లక్షలాది మంది నిరుపేదలకు ఇళ్లను నిర్మించి ఇచ్చి, వారికి సొంత గూడు కల్పించారని ఆయన గుర్తు చేశారు. ఒక నాయకుడిగా కాకుండా, ప్రజల మనిషిగా, వారి గుండెల్లో మహానేతగా నిలిచిపోయారని. వైఎస్సార్ అందించిన సేవలు, ఆయన స్ఫూర్తి తరతరాలకు ఆదర్శనీయమన్నారు. వైస్సార్ స్ఫూర్తి తో నేడు ముఖ్యమంత్రి సహితం ప్రజలు మెచ్చిన పాలన అదజేస్తున్నారని, అతి కొద్దీ కాలంలోనే సీఎం రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రజల మన్ననలు పొడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా గత పాలకులు పోరాడి సాధించుకున్న తెలంగాణ ను అప్పులా కుప్పగా మార్చి, రాష్టాన్ని పూర్తిగా దోచుకున్నారని మాజీ సీఎం కెసిఆర్ పాలనను ఆయన ఎండగట్టారు. కెసిఆర్ ముద్దుల కూతురే నేడు వారి పార్టీ చేసిన తప్పులను ఎండగడుతూ ప్రజలకు తెలియజేస్తున్నారని, ప్రజలు బీఆర్ఎస్ మోసాన్ని గమనించాలని ఆయన సూచించారు. మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మన్ విశ్వం, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, చెంది తిరుపతి రెడ్డి, రఘు, దంగు శ్రీను, కరుణాకర్ తదితరులు ఉన్నారు.

## మహిళా మణులకు మాట ఇచ్చా... నేడు ఆ మాట నెరవేర్చుకుంటున్న... షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

- 7వ వార్డులో రేషన్ దుకాణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే
- హర్షం వ్యక్తం చేస్తున్న మహిళామణులు
- హాజరైన కాంగ్రెస్ నేతలు, కాలనీ వాసులు




**షాద్ నగర్, సెప్టెంబర్ 02(పిసిడబ్ల్యు న్యూస్):**మహిళా మణులకు మాటిచ్చా.. రేషన్ పరేషాన్ తీరుస్తానని.. నేడు ఆ మాట నెరవేర్చుకుంటున్నానని, వారి అభీష్టం మేరకు 7వ వార్డులో నూతన రేషన్ దుకాణాన్ని అందజేయడం జరిగిందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్నగర్ మున్సిపల్ పట్టణ పరిధిలోని 7వ వార్డులోని న్యూ భాగ్యనగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన రేషన్ దుకాణాన్ని మంగళవారం ఉదయం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీలోని మహిళలకు రేషన్ బియ్యం అందజేశారు. అంతకముందు కాలనీకి విచ్చేసిన ఎమ్మెల్యే కు స్థానిక కాంగ్రెస్ పార్టీ వార్డు ఇంచార్జ్ కొప్పునూరి ప్రవీణ్ ఆధ్వర్యంలో మహిళలు, కాలనీ వాసులు శాలువాలతో సత్కరించి, ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే స్థానిక మీడియాతో మాట్లాడుతూ... వార్డుల అభివృద్ధి లక్ష్యంగా ఏడవ వార్డులో పర్యటించిన నాకు స్థానిక మహిళలు ఎదుర్కొంటున్న రేషన్ కష్టాలను వివరించారని, వారి కష్టాలను తీరుస్తానని మాట ఇచ్చానని, ఆ మాటను నేడు నెరవేర్చుకుంటూ రేషన్ దుకాణాన్ని అందజేయడం జరిగిందని ఆయన మీడియాకు వివరించారు. గత పది ఏళ్లలో గత ప్రభుత్వం అభివృద్ధిని విస్మరించిందన్నారు. ప్రజలు తీవ్ర అవస్థలు తీర్చడం ప్రజా ప్రతినిధిగా నా బాధ్యత అని, ప్రజల సమస్యలను తీర్చడంలోనే నిజమైన ఆనందం ఉందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో సైతం సమస్యలను తీర్చడంలో ముందుంటానని, కాలనీలోని అవసరాలను మీ వార్డు అభివృద్ధికి కృషి చేస్తున్న కొప్పునూరి ప్రవీణ్ ద్వారా తెలియజేయొచ్చు అని ఆయన మహిళలకు సూచించారు. వార్డు అభివృద్ధికి సుమారు 4 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందని, మరింత అభివృద్ధి కి మరిన్ని నిధులు మంజూరు చేయడానికి కృషి చేస్తానని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, సీనియర్ నేతలు కృష్ణారెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ అగునూరు విశ్వం, చెంది తిరుపతిరెడ్డి, పట్టణ అధ్యక్షులు కొంకళ్ల చెన్నయ్య, కర్ణాకర్, సుదర్శన్, కాలనీవాసులు మంచిరేవుల అశోక్, కుమ్మరి శ్రీశైలం, కాంతయ్య, దాసరి నరేష్, విభూతి, వినోద్, డీసీఎం రాజు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి,సాంప్రదాయాలను కాపాడుకుందాం.!

- అందరం కలసి మన పండుగలను ఘనంగా నిర్వహించుకుందాం.
- కమ్మధనంలో అంగరంగ వైభవంగా గణపతి పూజా కార్యక్రమాలు.!
- అన్నదాన కార్యక్రమం నిర్వహించిన బొమ్మా అరుణ అంజయ్య గౌడ్ దంపతులు.!





**షాద్ నగర్, సెప్టెంబర్ 02(పిసిడబ్ల్యు న్యూస్):** సంస్కృతి,సాంప్రదాయాలను వర్ధిల్లాలంటే హిందూ వులం అందరం కలసి మన పండుగలను ఘనంగా నిర్వహించుకుందాం అంటూ పిలుపునిచ్చారు కాంగ్రెస్ సీనియర్ నాయకులు,కమ్మధనం గ్రామానికి చెందిన బొమ్మా అంజయ్య గౌడ్...ఫరూక్ నగర్ మండలంలోని కమ్మదనం గ్రామంలో నవభారత్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా గణపతి మండపం వద్ద మాజి ఎంపీటీసీ సభ్యురాలు బొమ్మా అరుణమ్మ అంజయ్య గౌడ్ దంపతులు,కుమారుడు వేణుగోపాల్ గౌడ్,వర్ణిక,మనవడు రేవంత్ గౌడ్ లతో కలసి పూజారి నల్లాన్ చక్రవర్తులు విక్రమార్కచార్యులు అరుణ అంజయ్య గౌడ్ దంపతులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఉండ్రాల్లా గణనాధుని నవరాత్రి ఉత్సవాలను భక్తులు,ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహిస్తున్నారు.రోజుకో భక్తులు ప్రత్యేక పూజలతో వినాయకుడి సేవలో తరిస్తూన్నారు.పలు గ్రామాల్లో భక్తులకు అన్న వితరణ కార్యక్రమాన్ని చేస్తూ అటు భగవంతుడి సేవలో ఇటు భక్తుల సేవలో తరిస్తూన్నారు.అనంతరం బొమ్మా అరుణ అంజయ్య గౌడ్ కుటుంబ సభ్యులతో కలసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్బంగా అంజయ్య గౌడ్ మాట్లాడుతూ,,,విగ్నేశ్వరుని ఆశీస్సులు గ్రామం,మండలం, నియోజకవర్గం,రాష్టం,దేశం ప్రజలపై ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.హిందూవుల ఆరాధ్య దైవాలను భక్తితో పూజించడం తో పాటు మన దేశ పట్టుకొమ్మలైన ఈ సాంప్రదాయాలను పండుగలను కులాల కతీతంగా అందరం కలిసి ఘనంగా నిర్వహించుకుందామని కోరారు. గ్రామాల్లో మన పండుగలను ఘనంగా నిర్వహించుకుందాం అంటూ అన్నారు.నవభారత్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు చెన్నయ్య, మాజి సర్పంచ్ నర్సింలు, గులాబీ శ్రీను,కె.నర్సింలు డి.రాజు,డి నవీన్,సి.శేఖర్,గ్రామ యువకులు,మహిళలు,చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.